అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com
తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 291 | 02-12-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## చురుకుగా మేడారాం

# అభివృద్ధి పనులు

- గద్దెల చుట్టూ పచ్చదనం..ఫ్లడ్లైట్ల ఏర్పాటు
- పనులను సమీక్షించిన సిఎం రేవంత్ రెడ్డి

వార్త 2లో

## పాలమూరు బిడ్డగా ఈ గడ్డను

# అభివృద్ధి చేస్తా

- బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు
- దశాబ్దాల జిల్లా కరువును పారదోలుతా
- గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం
- ఉమ్మడి ఎపిలోనూ..
- తెలంగాణలోనూ జిల్లా నిర్లక్ష్యం
- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తా
- సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది
- మక్తల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

6 లో..



## ఓటమిని కూడా అంగీకరించలేని

# విపక్షం

- సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే
- సభా సమయాల్లో డ్రామాలు వద్దు....
- విపక్షాలకు ప్రధాని మోడీ చురకలు

బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు.



వార్త 2లో



## కేరళ సిఎం పినరయ్ విజయన్‌కు ఇడి నోటీసులు

రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ

వార్త 2లో

## రైతు వీరన్న ఆత్మహత్యకు

# ప్రభుత్వానిదే బాధ్యత

- ఆత్మహత్య కాదది.... ప్రభుత్వ హత్యే
- ఎక్స్ వేదికగా హరీష్ రావు ఆరోపణ



ఖమ్మం జిల్లాలో రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యతని సిద్ధిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈ ఘటనపై స్పందించిన అయన రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రైతుది ఆత్మహత్య కాదని.. ప్రభుత్వ హత్యే అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతుల రైతు భరోసాకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

వార్త 2లో



2 లో..

## 11 ఏళ్లుగా ప్రభుత్వం అణచివేత ధోరణి

- గత సమావేశాల్లో హడావిడిగా 12 బిల్‌లు ఆమోదం
- ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ విపక్షనేత ఖర్గే
- ధన్‌కడ్‌కు ఉచిత వీడ్కోలు దక్కలేదని రాజ్యసభలో ప్రస్తావన
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



2

## డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

సీబిఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ

## మహిళా సంఘాలకు

# మరో 448 అద్దె బస్సులు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలోని మహిళా సంఘాల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చింది. మహిళా సంఘాలకు మరో



448 అద్దె బస్సులు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అ÷–దదెకు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150 బస్సులను కొనుగోలు చేసింది.

## హిల్ట్ పాలసీపై విపక్షం

# అవాస్తవాలు ప్రచారం

### గతంలో బిఆర్ఎస్ హయాంలో ఇచ్చిన జివో అమలు

### కాలుష్య నియంత్రణకు పరిశ్రమలు తరలిస్తున్నాం: శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. పట్టాలు ఉండి.. సొంత భూములు ఉన్నవారికే కన్వర్షన్ ఫీజు పెట్టామని తెలిపారు. గత సర్కారే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో



ఇచ్చిందన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులను పారిశ్రామికవేత్తలకు ఇచ్చే జీవో తీసుకొచ్చారు. ఖాయిలా పడిన పరిశ్రమల భూములను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నమే హిల్ట్ పాలసీ. ప్రభుత్వ భూమిపై హక్కును బదిలీ చేస్తున్నామనేది అబద్ధం. హిల్ట్ పాలసీలో ఎస్ఆర్‌వో రేటు కంటే ఎక్కువ ఫీజు నిర్ణయించాం అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో రైతులకు సంబంధించిన భూములు లేవన్నారు.



# హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం

- 9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి
- ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా

2 లో..

హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది.

# కేరళ సిఎం పినరయ్ విజయన్‌కు ఇడి నోటీసులు

### రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ

**తిరువనంతపురం, అక్షరకలం ప్రతినిధి**

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ చేసింది. సీఎంతోపాటూ ఆయన పర్సనల్ సెక్రటరీ, ఆర్థికశాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్‌కు సోమవారం షోకాజ్ నోటీసులు పంపింది. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఈ నోటీజులు జారీ చేసినట్లు తెలిసింది. రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.50 వేల కోట్లను సేకరించే ప్రణాళికలో భాగంగా పినరయి విజయన్ ప్రభుత్వం ఈ బాండ్లను తీసుకువచ్చింది. అయితే ఈ నిధులను అక్రమంగా మళ్లించారని, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారని ఈడీ ఆరోపిస్తోంది. దానిలో భాగంగా ఈ జనవరిలో థామస్‌కు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ప్రస్తుతం ఇచ్చిన షోకాజ్ నోటీసులు రూ.468 కోట్ల లావాదేవీలకు సంబంధించినవని అధికారులు వెల్లడించారు. ఈ నోటీసుల కింద సీఎం వ్యక్తిగతంగా దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సిన అవసరం లేదు. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ అయ్యాయి. 2019లో కేరళ రాష్ట్రం మసాలా బాండ్లను జారీచేసింది. ఆ తరహా బాండ్లను జారీ చేసిన తొలి రాష్ట్రం కేరళనే. భారత సంస్థలు విదేశాల్లో స్థానిక కరెన్సీలో కాకుండా భారత కరెన్సీలో వీటిని జారీ చేశాయి. దేశీయంగా వృద్ధికి దోహదపడేలా విదేశీ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సేకరించడం, రూపాయి అంతర్జాతీయీకరణ వీటి ఉద్దేశం. ఈ బాండ్ల ద్వారా కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ రూ.2వేల కోట్లమేర సమీకరించింది. తర్వాత అవి లండన్ ఎక్స్ఛేంజీకి ఎంట్రీ ఇవ్వడం ద్వారా ఆ మొత్తం విలువ రూ.2,150 కోట్లకు పెరిగింది.

# రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

### ఆత్మహత్య కాదది.... ప్రభుత్వ హత్యే

### ఎక్స్ వేదికగా హరీష్ రావు ఆరోపణ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఖమ్మం జిల్లాలో రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యతని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈ ఘటనపై స్పందించిన అయన రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రైతుది ఆత్మహత్య కాదని.. ప్రభుత్వ హత్యే అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతుల రైతు భరోసాకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కౌలు రైతుల బతుకులకు భరోసా లేకుండా చేస్తోందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. 'కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి, నేడు వారి బతుకులకు భరోసా లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరం. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నా అని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనం. వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యనే. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని ఫలితంగా బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ. 15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారు. సెల్ఫీ వీడియోలో వీరన్న చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా? ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దాం.. మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి... ఎవరూ అధైర్యపడకండి అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు.

# 11 ఏళ్లుగా ప్రభుత్వం అణచివేత ధోరణి

### గత సమావేశాల్లో హడావిడిగా 12 బిల్‌లు ఆమోదం

### ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ విపక్షనేత ఖర్గే

### ధన్‌కడ్‌కు ఉచిత వీడ్కోలు దక్కలేదని రాజ్యసభలో ప్రస్తావన

### ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

పార్లమెంటరీ మర్యాదలను, పార్లమెంటరీ వ్యవస్థను గత 11 ఏళ్లుగా ప్రభుత్వం అణిచివేస్తూనే ఉందని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. గత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు హడావిడిగా ఆమోదించారని, కొన్ని బిల్లులు కేవలం 15 నిమిషాల్లో ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించారని గుర్తుచేశారు. జీఎస్‌టీ, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, రైతు వ్యతిరేక చట్టాలు పార్లమెంటు ద్వారా ప్రభుత్వం బుల్డోజింగ్ చేసిన బిల్లులని ఆక్షేపణ తెలిపారు. పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని, వాళ్లు వ్యూహం మార్చుకుంటే కొన్ని 'టిప్స్' ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని, సభా సమయాల్లో మాత్రం డ్రామాలు వద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. శీతాకాల సమావేశాల తొలి రోజే పార్లమెంటు ముందున్న కీలక అంశాల గురించి మోదీ ప్రస్తావించే బదులు నాటకీయ ప్రసంగం సాగించారని ఖర్గే తప్పుపట్టారు. 11 ఏళ్లుగా పార్లమెంటరీ మర్యాదలు, వ్యవస్థను ప్రభుత్వం అణిచివేస్తోం దన్నదే అసలు నిజమని అన్నారు. మణిపూర్ వంటి కీలక అంశాలపై విపక్షాలు అవిశాస్వ తీర్మానం ప్రవేశపెట్టేంతవరకూ ప్రభుత్వం మౌనంగానే ఉండిపోయిందని, ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ పక్రియలో ఒత్తిడికి గురై బీఎల్‌ఓలు చనిపోతే ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపులేదని విమర్శించారు. 'ఓటు చోరీ' వంటి కీలకాంశాలను విపక్షం లేవనెత్తుతూనే ఉంటుందని, ప్రభుత్వం డ్రామాలు కట్టిపెట్టి పార్లమెంటులో ప్రజాసమస్యలపై చర్చకు ముందుకురావాలని సూచించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానత్వం, దేశ విలువైన వనరుల లూటీ వంటివి నిజమైన ప్రజాసమస్యలనీ, అయితే అధికారంలో ఉన్న వారు అధికార దురహంకారంతో డ్రామాలాడుతున్నారని ఖర్గే విమర్శించారు. బిహార్ ఓటమి నుంచి వాళ్లు బయటకు రావడం లేదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడుతూ, ప్రతికూల ధోరణి రాజకీయాల్లో పనికొస్తుందే కానీ జాతి నిర్మాణానికి సానుకూల ఆలోచనా దృక్పథం అవసరమని, ప్రతికూలతా ఆలోచలను ప్రభుత్వం పక్కనపెట్టి జాతినిర్మాణంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ ఇవాళ రాజ్యసభ చైర్మెన్‌గా తొలిసారి బాధ్యతలు నిర్వర్తించారు. చైర్మన్ చైర్ లో ఆయన కూర్చున్న సమయంలో ఖర్గే మాట్లాడారు. రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన ఆయన తన ప్రసంగంలో మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ అంశాన్ని ప్రస్తావించారు. అనారోగ్య కారణాల వల్ల రాజ్యసభ మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ తన పదవికి అకస్మాత్తుగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ అంశాన్ని సోమవారం రాజ్యసభ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే లేవనెత్తారు. జగదీప్ ధన్‌కర్‌కు సరైన రీతిలో వీడ్కోలు దక్కలేదని, దీని పట్ల బాధగా ఉందని ఖర్గే అన్నారు. ధన్‌కర్ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఖర్గే ఆరోపణలకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కౌంటర్ ఇచ్చారు. ధన్‌కర్ రాజీనామా ఓ పవిత్ర సందర్భమన్నారు. గతంలో ధన్‌కర్ పట్ల విపక్షాలు అనుచిత రీతిలో ప్రవర్తించినట్లు రిజిజు పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత ఈ సమయంలో ఎందుకు ఆ అంశాన్ని ప్రస్తావించారని అడిగారు. మాజీ ఉపరాష్ట్రపతిని తమ భాషతో అవమానించారన్నారు. ధన్‌కర్‌ను తొలగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆయన గుర్తు చేశారు.

# ఓటమిని కూడా అంగీకరించలేని విపక్షం

### సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్దమే

### సభా సమయాల్లో డ్రామాలు వద్దు....

### విపక్షాలకు ప్రధాని మోడీ చురకలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. 'సమావేశాలు సజావుగా ముందుకు సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలి. సభా సమయాల్లో డ్రామాలు వద్దు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలి. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదు. మేము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తాం. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా మాతో కలిసి రావాలి. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి' అని ప్రధాని పేర్కొన్నారు. బిహార్ ఓటమి నుంచి ఇంకా బయటకు రాలేదంటూ ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన సూచించారు. మీ బాధ్యతను మీరు నిర్వర్తించండంటూ ఆయా పార్టీలకు ప్రధాని హితవు పలికారు. పార్లమెంటులో బలమైన అంశాలతోపాటు ప్రశ్నలు లేవనెత్తండంటూ వారికి కీలక సూచన చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం అంటే ఈ రోజు నుంచి ప్రారంభమయ్యాయి. తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి అని వివరించారు. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని తాను ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి అని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశాలు ప్రారంభంకాగా, ఇవి ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతాయి. సెలవు రోజులు మినహా మొత్తం 15 రోజులపాటు ఈ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ఆమోదం పొందనున్నాయి. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరింది. ఆదివారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని, ఆటంకాలు సృష్టించ వద్దని విపక్షాలను కోరామన్నారు. దాదాపు గంటన్నర పాటు ఈ అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ భేటీలో విపక్షాల డిమాండ్లు విన్నారేగానీ ఏమాత్రం స్పందించలేదని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. అఖిల పక్ష సమావేశానికి కేంద్ర మంత్రులు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్‌రామ్ మేఘవాల్, ఎల్.మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), మిథున్‌రెడ్డి (వైసీపీ), సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్), బాలశౌరి (జనసేన) సహా 36 పార్టీల నుంచి దాదాపు 50మంది నేతలు పాల్గొన్నారు. కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులపై పార్లమెంట్‌లో చర్చించాలని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల అంశాన్ని పరిష్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్ తెలిపారు.

# చురుకుగా మేడారాం అభివృద్ధి పనులు

### గద్దెల చుట్టూ పచ్చదనం..ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు

### పనులను సమీక్షించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి



రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుడి చుట్టూరా పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ పనులపైన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఆలయ పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని సూచించారు. మేడారం ఆలయ నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని ఆదేశించారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. గద్దెలకు గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

### సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

డిజిటల్ అరెస్ట్‌లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు ప్రారంభించాలని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తునకు సీబీఐ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బగ్చి నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును సుమోటోగా తీసుకుని విచారించింది. విచారణ సందర్భంగా సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. దేశంలో డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ అధికారులమంటూ జనాలను భయపెట్టి డబ్బులు దోచేస్తున్నారు. 2025లో డిజిటల్ అరెస్ట్ కేసుల సంఖ్య బాగా పెరిగిపోయింది. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్లు, సెలబ్రిటీలు సైతం డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల బారిన పడుతున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దృష్టి సారించింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలకు అల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్ట యింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో జనాలను మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీబీఐ, ఈడీ అధికారులమంటూ కేటుగాళ్లు 48 లక్షల రూపాయలు కాజేశారు. పోలీసులు నిందితుల నుండి 32 లక్షల రూపాయల నగదు 25 ఏటీఎమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

# హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం

### 9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం

### గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి


### ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు యత్నిస్తోంది. అప్పటి, ఇప్పటి ధరలు పోల్చి చూస్తే అక్రమాలు తెలుస్తున్నాయి. కోకాపేటలో భూముల ధర ఇటీవల ఎంత పలికిందో మనం చూశాం. ఈ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలను



నిరసిస్తూ డిసెంబర్ 7న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. జీహెచ్‌ఎంసీ విస్తరణలోనూ అనేక కుట్రలు ఉన్నాయని నేతలు ఆరోపించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ది పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వెల్లడించారు. ప్రభుత్వ వైఫల్యాను వ్యతిరేకంగా 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు.



# తెలంగాణ రైజింగ్‌తో ఆర్థికాభివృద్ధి సాధ్యమేనా ?

## విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

### మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం

**న్యూఢిల్లీ,**

లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు జరుగుతుందంటూ స్పీకర్ ప్రకటించారు. కానీ ముందుగా తాము ప్రతిపాదించిన సమస్యలపై చర్చ జరగాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నమని స్పీకర్ ఓం బిర్లా విపక్షాలకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సహకరించాలంటూ విపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. కానీ విపక్ష సభ్యులు మాత్రం ముందుగా తాము ప్రతిపాదించిన అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో విపక్ష ఎంపీల తీరుతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం చెందారు. ఈ సభను మధ్యాహ్నం 12.00 గంటకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో సైతం విపక్ష ఎంపీ తీరు అదే విధంగా ఉండడంతో.. తిరిగి సభను మధ్యాహ్నం 2.00 గంటలకు మరోసారి స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బాధ నుంచి ప్రతిపక్షాలు బయటకు రాలేదంటూ ప్రధాని మోదీ చేసి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలు లేవనెత్తడం డ్రామా కాదని ఆమె పేర్కొన్నారు. విమర్శకుల నోరు మూయిస్తున్నారంటూ కేంద్రంపై ప్రియాంకాగాంధీ మండిపడ్డారు.

## క్రీడాకారులకు స్పీకర్ అభినందనలు

### ఇటీవల వివిధ క్రీడల్లో గెలిచిన వారికి ప్రశంసలు

**న్యూఢిల్లీ,**

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కాగా, సమావేశాల్లో రాజ్యసభకు డిప్యూటీ ఛైర్మన్‌గా ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ వ్యవహరించనున్నారు. ఈ సమావేశాల్లో ప్రపంచ కప్పులు సాధించిన మహిళల కబడ్డీ జట్టు, క్రికెట్, అంధుల క్రికెట్ జట్టుకి లోక్‌సభ అభినందనలు తెలిపింది. దేశం తరపున ఆడి గెలిచినందుకు చాలా గర్వంగా ఉందని తెలియజేస్తూ.. ఈ జట్టులకు సభ పక్షాన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అభినందనలు తెలిపారు. ఈ సమావేశాల్లో ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడుపై, దేశ అంతర్గత భద్రతపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ప్రశ్నోత్తరాల సమయం అజెండా చర్చించడానికి ఈ అంశం లేదని స్పీకర్ తిరస్కరించారు. వాయిదా తీర్మానానికి వ్యతిరేకంగా నిరసిస్తూ ప్రతిపక్ష ఎంపీలు సభలో ఆందోళనకు దిగారు. దీంతో సభ ప్రారంభమైన కొద్దిసేపటికే స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. కాగా, పార్లమెంటు సమావేశాలనుద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'తొలిసారి పార్లమెంటు సభ్యులైన యువ పార్లమెంటుసభ్యులు చాలా విచారంగా ఉన్నారు. వారి నియోజకవర్గాలను పీడిస్తున్న సమస్యలను వ్యక్తీకరించే అవకాశం వారికి లభించడం లేదు. అన్ని పార్టీలు ఈ యువ, తొలిసారి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన వారికి అవకాశాలు కల్పించాలి. వారి అనుభవం దేశానికి ప్రయోజనకరంగా ఉంటుంది. పార్లమెంటేరియన్లు ఈ అంశాలను తీవ్రంగా పరిగణించాలి నేను కోరుతున్నాను. నాటకం చేయడానికి వారికి చాలా వేదికలు ఉన్నాయి. అలా చేయాలనుకునేవారు కొనసాగించవచ్చు. కానీ ఇది నాటకం కాదు. అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక వేదిక. మీరు నినాదాలు చేయాలంటే దేశం మొత్తం చేయొచ్చు. కానీ పార్లమెంటులో మీ దృష్టి నినాదాలపై కాదు.. విధానాలపై ఉండాలి అని అన్నారు. అలాగే రాజకీయాల్లో ప్రతికూలత ఉపయోగకరంగా ఉండవచ్చు. కానీ చివరికి దేశ నిర్మాణం కోసం కొంత సానుకూల ఆలోచన ఉండాలి. ప్రతికూలతను పరిమితిలో ఉంచుకొని, దేశ నిర్మాణంపై దృష్టి పెట్టాలని పార్లమెంటు సభ్యులను మోడీ అభ్యర్థించారు.

## శ్రీరంగనాధుడికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ





**తిరుమల,**

తమిళనాడు శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామివారికి సోమవారం టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి ఛైర్మన్‌కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకులు సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఛైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను ఛైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## లక్ష్యాలను అనుకున్నట్లుగా తీసుకెళ్లే సామర్థ్యం ముఖ్యం

**హైదరాబాద్,**

తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్త ఇచేసుకోబోతోంది. ఈ క్రమంలో 'తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్' రూపొందిస్తోంది. భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలు. అభివృద్ధిపై ఇందులో ప్రస్ఫుటంగా ప్రస్తావించ నున్నారు. ఏరకంగా ముందుకు వెళుతున్నదీ వివరించనున్నారు. అయితే ఇది అంత ఆషామాషీ విషయం కాదు. ఇప్పటికే నిధుల కొరత, అప్పుల ఊబిలాంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించాలి. ఇందుకు ఆర్థిక కట్టుబాట్లు కూడా అవసరం. ఇవన్నీ లేకుండా ఇంత పెద్ద లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం అంత సులువు కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, భవిష్యత్ పాలసీ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలని నిర్ణయించింది. తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్'పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ డాక్యుమెంట్‌కు 'రైజింగ్ 2047'గా నామకరణం చేశారు. గతాన్ని అనుభవంగా తీసుకుని, ఆ అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూనే భవిష్యత్‌కు అడుగులు వేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు ప్రకటించారు. పాలసీలలో పెరాల్సిస్ వస్తే రాష్ట్ర భవిష్యత్ తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు. ఈ పాలసీ డాక్యుమెంట్ తయారీలో భాగంగా, తాము ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ వంటి ప్రముఖ సంస్థల సలహాలు కూడా తీసుకున్నట్లు వెల్లడించారు. విజన్‌లో భాగంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే తెలంగాణను మూడు ప్రధాన ఆర్థిక విభాగాలుగా వర్గీకరించారు. తెలంగాణ ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్రంలోని ప్రాంతాలను మూడు విభాగాలుగా విభజించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా పరిగణించబోతున్నారు. గతంలో ఔటర్ లోపలి ప్రాంతంలో ఉన్న నాలుగు విభాగాల గందరగోళం తొలగిపోతుందని, కాలుష్య రహిత నగరంగా ఉండాలంటే ఈ ప్రాంతాన్ని 'క్యూర్' చేయాల్సిందేనని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు బయటి నుండి ఆర్ఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. 360 కి.మీ. పొడవైన ఆర్ఆర్ఆర్‌కు కేంద్రం అంగీకారం తెలిపిందని, ఇది నగరానికి రెండో అర్బన్ రీజియన్‌గా మారుతుందని భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేలతో పాటు, బుల్లెట్ ట్రైన్ వేయడానికి కేంద్రం నుండి అనుమతి తెచ్చామని, హైదరాబాద్-బెంగుళూరు మధ్య కనెక్టివిటీని పెంచి అభివృద్ధిని సిద్ధం చేస్తున్నామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఆర్ఆర్ఆర్ బయటి నుండి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. ఆదాయం పెంచాలి? పేదలకు పంచాలి అనేది తమ ప్రభుత్వ విధానమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ సమస్య లేకపోయినా, పోషకాహార సమస్య ఉందని, దాన్ని ఎలా పరిష్కారం చేయాలనే దానిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ గ్రామాలకు చేరినప్పటికీ, ఇప్పుడు నాణ్యమైన విద్య, సాంకేతిక విద్య అందించడంపై దృష్టి పెట్టామని, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణను 'నాలెడ్జ్ హబ్'గా మారిస్తే, పెట్టుబడులు, కంపెనీలు క్యూ కడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఎయిర్‌పోర్టుల విస్తరణలో భాగంగా వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో కొత్త ఎయిర్‌పోర్టులు తెస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇవన్నీ సకారాం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నదే తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా చెబుతున్నారు. అయితే ఇది ఎంతవరకు సాకారం అవుతుందన్నది ప్రభుత్వ చిత్తశుద్ధిని పట్టి ఉంటుంది.

## దోపిడీకి పాల్పడుతున్న నిషేధిత సంస్థ సభ్యులు

### ముగ్గురుని అరెస్ట్ చేసిన భద్రతా బలగాలు

**ఇంఫాల్,**

దోపిడీలకు పాల్పడుతున్న వివిధ నిషేధ సంస్థలకు చెందిన ముగ్గురు సభ్యులు సహా ఏడుగురిని భద్రతా దళాలు అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కామ్జోంగ్ జిల్లాలోన్ని ÷కో అవుట్‌పోస్ట్‌లో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వారి నుండి లెక్కచూపని రూ.57లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ నలుగురు ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నారని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్ (పిఆర్‌ఇపిఎకె)కి చెందిన ఒక సభ్యుడిని ఆదివారం ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని ఖగేంపల్లిలో అతని నివాసం నుండి అరెస్ట్ చేశారని అన్నారు. అతను వైద్యులు, ఆస్పత్రులు, స్కూల్ వ్యాన్ అసోసియేషన్‌లు, పాఠశాలలు, బేకరీ దుకాణాలు, జిమ్‌లపై దోపిడీకి పాల్పడ్డాడని తెలిపారు. నిషేధిత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఇద్దరు క్రియాశీల సభ్యులను ఇంఫాల్ తూర్పు జిల్లాలోని కాంగ్లా స్గి÷ మరియు తౌబాల్ జిల్లాలోని ఇంగౌరోక్ నుండి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

## శ్రీలంకపై విరుచుకుపడ్డ దిత్వా తుఫాన్

### ఇప్పటికే 334 మంది మృతి..

### .మరో 370మంది గల్లంతు

**కొలంబొ,**

దిత్వా తుపాను శ్రీలంకపై విరుచుకుపడింది. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 334మంది మరణించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. మరో 370మంది గల్లంతయ్యారని అన్నారు. బదుల్లా, నువారా, ఎలియా మరియు మటలే జిల్లాల్లో ఆదివారం అధిక సంఖ్యలో మరణాలు నమోదయ్యాయని అన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారని అన్నారు. సుమారు 11లక్షలకు పైగా ప్రజలు తుపానుతో తీవ్రంగా ప్రభావితమయ్యారని, సుమారు 2 లక్షలమంది నిరాశ్రయులయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకలోని



అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయని, పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిషేధిత జోన్‌లో చిక్కుకున్న ప్రయాణికులను తరలించేందుకు తమ హెలికాప్టర్లు శ్రీలంక అధికారులతో కలిసి హైబ్రిడ్ రెస్క్యూ మిషన్ చేపట్టాయని భారత వైమానిక దళం తెలిపింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె తెలిపారు.

## బెంగళూరు రోడ్లు..ట్రాఫిక్ అధ్వాన్నం

### ఎయిర్‌పోర్ట చేరడానికి నానా తంటాలు పడ్డా

### ఎక్కడా ఒక్క ట్రాఫిక్ పోలీసుల జాడలేదు

### సమాజ్‌వాది ఎంపి రాజీవ్ రాయ్ ఘాటు విమర్శలు

**బెంగళూరు,**

బెంగళూరు రోడ్లు, అక్కడి ట్రాఫిక్ సమస్యలు ఇటీవల తరచూ వార్తల్లో నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో బెంగళూరు ట్రాఫిక్ పై సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు ట్రాఫిక్ చాలా ఘోరంగా ఉందని.. నగర పోలీసులు నిష్ప్రయోజకులంటూ విమర్శించారు. పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనడానికి ఆదివారం తాను దిల్లీ బయల్దేరగా.. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయినట్లు తెలిపారు. వాహనాల రద్దీని క్లియర్ చేయడానికి రోడ్డుపై ఒక్క ట్రాఫిక్ పోలీస్ కూడా లేరని అన్నారు. విమానాశ్రయానికి సమయానికి చేరుకోవడంలో ఇబ్బంది నెలకొనడంతో బెంగళూరు పోలీసులను సంప్రదించినప్పటికీ.. వారు స్పందించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ ట్రాఫిక్ సమస్యపై ఎంపీ సోషల్ మీడియా వేదికగా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య దృష్టికి తీసుకెళ్లారు. బెంగళూరులో ట్రాఫిక్ నిర్వహణ సరిగా లేదని.. అందమైన నగరంగా ప్రఖ్యాతి చెందిన నగరం అసమర్థ అధికారుల వల్లే అపఖ్యాతిని మూటగట్టుకుంటోందని విమర్శించారు. ట్రాఫిక్ సమస్యల వల్ల అందరి నుంచి విమర్శలు ఎదుర్కొంటోందని అన్నారు. దీంతో నగర ట్రాఫిక్‌పై మరోసారి చర్చ మొదలైంది. బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్ సమస్యల పై ఇటీవల పలువురు ప్రముఖులు తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా పేర్కొనడంతో ఈ సమస్యపై చర్చలు మొదలయ్యాయి. ఇటీవల వ్యోమగామి శుభాన్షు శుక్లా బెంగళూరు ట్రాఫిక్‌పై స్పందిస్తూ.. బెంగళూరు రహదారులపై ప్రయాణం కంటే అంతరిక్షంలోకి వెళ్లడమే సులువని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. బెంగళూరులో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి రూ. 19వేల కోట్ల భూగర్భ సొరంగ రహదారి నెట్‌వర్క్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు.

## అరటి రైతులను ఆదుకోండి

### ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి

### సోమవారం సిపిఎం వినతి

**అనంతపురం,**

పుట్లూరు మండలంలోని అరటి రైతులను ఆదుకోవాలని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి సోమవారం సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఎస్ సూరి మాట్లాడుతూ.. పుట్లూరు మండలంలో అరటి రైతులకు ఎకరాకు 50వేల నష్ట పరిహారం కల్పించాలన్నారు. అరటి రైతులకు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అరటి తన్నుకు 15000, మొక్కజొన్నకు కింటాకు 2,500 చొప్పున కల్పించాలన్నారు. అలాగే రైతులకు ఎరువులు నీళ్ల మందులు విత్తనాలు ప్రభుత్వమే సబ్సిడీ కూడా అందజేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలని రోజుకు 600 కూలి ఇవ్వాలని అలాగే 200 రోజులు పని కల్పించాలన్నారు. వితంతు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.పెద్దయ్య, మండల రైతు సంఘం నాయకులు శివారెడ్డి, జే. పెద్దయ్య, బి భాస్కర్ రెడ్డి, కే నాగభూషణ్, టి ఆదినారాయణ , రైతులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ‘ఈ కోడ్‌లు మాకొద్దు’

‘కన్నతల్లికి గంజి పోయనివాడు.. పినతల్లికి బంగారు గాజులు చేయిస్తా అన్నాడట’. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాల వ్యవహారం కూడా ఇట్లాగే ఉంది. గడిచిన పదేండ్లలో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ పాలకులు ఏ మాత్రం చొరవ తీసుకున్నారో యావత్ కార్మిక లోకానికి విదితమే. అలాంటిది ఇప్పుడు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడ్‌లను తెచ్చి, ఇక కార్మిక లోకానికి బంగారు భవితను అందించబోతున్నామని తెగ ప్రచారం చేసుకుంటున్నారు. ఈ తీరు కార్మిక సంఘాల ఆందోళనకు కారణమైంది. దేశవ్యాప్తంగా ఈ కోడ్‌లను నిరసిస్తూ ప్రదర్శనలు జరుగుతున్నాయి.మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పటిష్ఠమైన చట్టాలు తీసుకురావాలి. కానీ, నాలుగు కోడ్‌లను తెచ్చిన కేంద్రం వాటినే సంస్కరణలుగా చెప్తున్నది. అయితే, ఈ కోడ్‌లను తెచ్చేముందు కార్మిక సంఘాలతో ఎన్నిసార్లు చర్చించారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. గత ఐదేండ్లుగా దీనిపై ఎటూ తేల్చలేక తర్జనభర్జన పడిన ప్రభుత్వ పెద్దలు.. చివరికి బీహార్ ఎన్నికలు ముగియగానే వీటిని అమల్లోకి తెస్తున్నట్టు ప్రకటించారు. దేశవ్యాప్తంగా 10 కార్మిక సంఘాలు ‘ఈ కోడ్‌లు మాకొద్దు’ అని ఎంత మొత్తుకుంటున్నా పట్టించుకోకపోవడం కేంద్రప్రభుత్వ ఒంటెద్దు పోకడకు నిదర్శనం. వాస్తవాలు మాట్లాడుకుంటే, ఎన్డీయే హయాంలో ఎన్ని కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేశారు? ఎన్ని లక్షల కుటుంబాలకు జీవనోపాధి, జీవన భద్రత కల్పించారు? కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కులను కాపాడటం కోసం ఎంత మేర ప్రయత్నించారు? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వీటికి సంబంధించిన లెక్కలను దేశం ముందు పెట్టాలిఏ పనిచేసినా గురించి బ్రహ్మాండంగా ప్రచారం చేసుకోవడంలో కమలనాథులు సిద్ధహస్తులు. అంతేకాదు గతంలో ఏ ప్రభుత్వమూ చేయని, చేయలేని కార్యాలను తాము చేశామని చెప్పుకొంటుంటారు. కరోనా కష్టకాలంలో లక్షలాది మంది కార్మికులు కిలోమీటర్ల కొద్ది నడిచి, అల్లాడిపోయి తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. వీళ్ల దుస్థితి వైపు కనీసం కన్నెత్తి చూడని సర్కారు ఇప్పుడు నాలుగు కొత్త చట్టాలు తెచ్చామని తెగ సంబరపడుతున్నది. చట్టాల్లో మార్పులు కేవలం బీజేపీ ప్రభుత్వమే కాదు, గత ప్రభుత్వాలు చేశాయి. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పరిపుష్టం చేసే చట్టాలూ గతంలో వచ్చాయి. ప్రజల జీవన భద్రతను పెంచే చట్టాలూ వచ్చాయి. కానీ, వారు బీజేపీ నాయకుల లాగా సోషల్ మీడియాలో హడావుడి చేయలేదు.ఈ నాలుగు కోడ్‌లు ప్రజాజీవనంలోకి వచ్చిన సందర్భంగా మీడియాకు సంబంధించిన అంశాలపై ప్రస్తుతం చర్చ జరుగుతున్నది. పత్రికారంగానికి సంబంధించి గతంలో ఉన్న చట్టాలు అంత బలంగా లేవని, అందులో చాలా మార్పులు చేశామని కేంద్ర పాలకులు చెప్తున్నారు. అంతేకాదు ఈ కోడ్‌ల మూలంగా వర్కింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టుల జీవన స్థితిగతులు మారుతాయని, వేతనాల్లో మార్పులు వస్తాయని కొందరు చెప్తున్నారు. మేడి పండు తరహాలో పైకి చూడడానికి, వినడానికి అన్నీ బాగుంటాయి. కానీ, జర్నలిస్టుల కోసం ఇప్పటి వరకు ఉన్న ప్రత్యేక చట్టాలను పటిష్ఠ పరచాల్సిందిపోయి గుంపులో గోవిందలాగా ఈ నాలుగు కోడ్‌లలో కలపడం ఏమిటనేది ఇక్కడ ఉత్పన్నమవుతున్న ప్రశ్న.మీడియా ఫోర్త్ ఎస్టేట్ అని భారత రాజ్యాంగ నిర్మాతలు చెప్పారు. ఈ ప్రభుత్వ పెద్దలు ఆ మాటకు ఏ మాత్రం విలువిస్తున్నారో అందరి అనుభవంలో ఉన్నదే. బీజేపీ హయాంలో మీడియా తన స్వతంత్రతను ఎట్లా ప్రదర్శిస్తున్నదో అందరికీ తెలుసు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న, వ్యతిరేక వార్తలు రాస్తున్న, కథనాలు ప్రసారం చేస్తున్నవారిపై అక్రమ కేసులు పెట్టడంపై జర్నలిస్టు సంఘాలు ఒక పక్క ఘోషిస్తూనే ఉన్నాయి. అయినా వీరి గోడు వినేవారే లేరు. కానీ, తమ పోరాటాల ఫలితంగా మీడియాకు సరికొత్త హక్కులను ఈ లేబర్ కోడ్‌లు తీసుకొచ్చాయని కొందరు ప్రచారం చేసుకుంటున్నారు.భారత ప్రజాస్వామ్య వ్యవస్థ నాలుగు స్తంభాలపై ఆధారపడి ఉన్నది. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థతోపాటు మీడియా. అయితే, తొలి మూడు రంగాల్లోని కిందిస్థాయి ఉద్యోగులను ఎందుకు ఈ కార్మిక చట్టాల పరిధిలోకి తేలేదు? ఒక్క మీడియానే ఎందుకు తీసుకొచ్చారు? జర్నలిస్టులకు రక్షణ కల్పించేందుకేనని పైపై మెరుగుల మాటలు చెప్తున్నారు. వాస్తవానికి మీడియా స్వతంత్రతకు గండికొట్టే ప్రయత్నమిదని, కోడ్‌ల రూపంలో ప్రభుత్వ పెద్దలే ఈ పని చేశారని మీడియారంగం, జర్నలిస్టు సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. వ్యవస్థలను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విపక్షాలు నెత్తీనోరు కొట్టుకుంటున్నాయి. వాళ్ల వాదనలకు కూడా మీడియా స్థానం కల్పిస్తున్నది. ఇలా రాసే క్రమంలో తాను స్వతంత్ర వ్యవస్థ అని మీడియా చెప్పుకొంటున్నది. అట్లా కాదని చట్టబద్ధంగా రుజువు చేసేందుకు, దాని ఉనికిని ప్రశ్నార్థకం చేసేందుకే అన్ని రంగాల కార్మికులతో పాటు జర్నలిస్టులను కలిపారని జాతీయ స్థాయిలో జర్నలిస్టు సంఘాలు భావిస్తున్నాయి.వాస్తవానికి 1955లో వచ్చిన వర్కింగ్ జర్నలిస్టులు, ఇతర వార్త పత్రిక ఉద్యోగుల సేవా నిబంధనల చట్టం ప్రకారం అప్పటి ప్రభుత్వం ప్రెస్ కమిషన్‌ను నియమించింది. జర్నలిస్టుల సేవా నిబంధనలను ఆ కమిషన్ పరిశీలించి వాటిని మెరుగుపరిచేందుకు జర్నలిస్టుల చట్టాన్ని తీసుకువచ్చింది. జర్నలిస్టుల కనీస వేతనం, పనిగంటలు, చెల్లింపు సెలవులు, ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యూటీ, కనీస నోటీసు కాలం, పారిశ్రామిక వివాదాల పరిష్కారం వంటివి ఈ చట్టం పరిధిలోకి తీసుకువచ్చారు. కనీస వేతనాల నిర్ణయాన్ని ఓ ప్రత్యేక బోర్డుకు అప్పగించారు. జర్నలిస్టుల కోసం సెక్షన్ 9 ప్రకారం ఏర్పాటు చేసిన వేతన బోర్డు, వార్తాపత్రిక ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన వేతన బోర్డులు పనిచేస్తూ వచ్చాయి. ఈ చట్టాన్ని అమలుపరిచే విషయంలో మీడియా సంస్థలు పెద్దగా పట్టించుకోలేదనే చెప్పాలి. ఇలా అనేక అంశాలను ఈ చట్ట పరిధిలోకి తెచ్చి ఇంతకాలం కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. తదనంతరం 1958లో వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల నిర్ధారణ చట్టాన్ని కేంద్రప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ చట్టం భారతదేశంలో వర్కింగ్ జర్నలిస్టులకు వేతనాల రేట్లు నిర్ణయించడానికి, సవరించడానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించినది. ఇందులో భాగంగా పత్రికా సంస్థల ఆర్థిక స్థితిగతులు, జీవన వ్యయాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని కనీస వేతనాలపై సిఫారసులు చేయడానికి వేజ్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ చట్టం జర్నలిస్టులకు కూడా పని గంటలు, సెలవులు వంటి ప్రయోజనాలు కల్పించింది. ఉద్యోగం నుంచి తొలగించేటప్పుడు ఇవ్వాల్సిన నోటీసుల విషయంలో ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్స్ యాక్ట్ నిబంధనలు కూడా వర్తింపజేసింది. ఇలా ఇప్పటిదాకా జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల కోసం ఈ రెండు ప్రత్యేక చట్టాలు కొనసాగుతూ వచ్చాయి. అయితే వీటిని రద్దు చేసిన ప్రస్తుత ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నాలుగు కోడ్‌లలో జర్నలిస్టులను సైతం కలిపి చేతులు దులుపుకొంది.డిజిటల్ మీడియా, వెబ్ పోర్టల్స్, టీవీ ఛానళ్లు, రేడియోల్లో పనిచేసే పాత్రికేయులు కూడా అధికారికంగా వర్కింగ్ జర్నలిస్ట్‌లుగా ఈ కోడ్‌ల మూలంగా చేర్చబడ్డారని ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న సంఘాలు చెప్తున్నాయి. వేజ్ కోడ్ మూలంగా కనీస వేతన హక్కు, సోషల్ సెక్యూరిటీ కోడ్‌తో జర్నలిస్టులకు భద్రత, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ మూలంగా వివాదాల పరిష్కార విధానం, ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ మూలంగా ఫీల్డ్ కవరేజ్‌లో ప్రమాదం జరిగితే పరిహారం లాంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయని అంటున్నాయి. కానీ, ఫోర్త్ ఎస్టేట్‌గా పరిఢవిల్లుతున్న పత్రిక రంగాన్ని ప్రత్యేకంగా గుర్తించి, ప్రత్యేక చట్టాలను పటిష్ఠపరిచి, అమలు చేస్తే బాగుంటుందనేది జర్నలిస్టు సంఘాలుగా మా ఆవేదన.పాత చట్టాలను రద్దుచేసి, కొత్త కోడ్‌లను తీసుకొచ్చేముందు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ లాంటి సంఘాలను కనీసం సంప్రదించకపోవడం, వాళ్ల అభిప్రాయాలను గౌరవించకపోవడాన్ని బట్టి ప్రభుత్వ ఏకపక్ష ధోరణి అవగతమవుతున్నది. భవిష్యత్తులో కనీసం నిరసన తెలిపే హక్కును కూడా కార్మిక సంఘాలు కోల్పోయే ప్రమాదమున్న నేపథ్యంలో ఈ కోడ్‌ల అమలు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని, మరోసారి కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరిపి అందరికీ ఆమోదయోగ్యమయ్యే రీతిలో చట్టాలను తీసుకురావాలని మెజారిటీ సంఘాల అభిప్రాయం. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాలు నూతనంగా తీసుకువచ్చిన నాలుగు చట్టాలను తాము అమలుపరిచేది లేదని తేల్చిచెప్తుండగా, కాంగ్రెస్ పాలిత తెలంగాణ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది చూడాల్సి ఉంది.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01:**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి



చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులముల బాలుర కళాశాల, సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాన్ని స్పష్టంగా ఉద్దేశించుకుని పట్టుదలతో సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ అభ్యాస కాలం చాలా విలువైనదని, ఈ కాలంలో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తులో మన జీవితాలను నిర్దేశిస్తాయని తెలిపారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానాన్ని సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి, కె ధర్మానంద్ గౌడ్, సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి (ట్రైనీ) ప్రశాంత్, వసతి గృహ సంక్షేమ అధికారి కుమారస్వామి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి లో కాంగ్రెస్ కి బిగ్ షాక్

**మాజీ జెడ్పీటీసీ బీ ఆర్ ఎస్ లో చేరిక**

**నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం, (డిసెంబర్ 1)**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నార్కట్ పల్లి మాజీ జెడ్పీటీసీ, మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే



చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దూదిమెట్ల సత్తయ్య అభ్యర్థిత్వాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి అధికారికంగా ప్రకటిస్తూ అభినందనలు తెలియజేశారు. ఆయనతోపాటు నార్కట్ పల్లి మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేసి సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.

## గ్రామపంచాయతీ ఎలక్షన్ కు సంబంధించి అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 1 : సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో గ్రామపంచాయతీ ఎలక్షన్ సంబంధించి ఎంపిడిఓ, ఎంపీఓ, అర్ఓ, ఏఆర్ఓ ఇతర అధికారులతో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ హైమావతి జూమ్ సమావేశం నిర్వహించి అధికారులకు ఎలక్షన్ ప్రక్రియ గురించి దిశా నిర్దేశం



చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత స్క్రూటినీ ప్రక్రియ గూర్చి ఆరా తీశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ ప్రక్రియ మిగతా ప్రక్రియలు జరపాలని తెలిపారు. రెండవ విడత నామినేషన్ లో రేపు ఆఖరు రోజు కావున ఎక్కువ మంది



అభ్యర్థులు వచ్చే ఆస్కారం ఉంది కావున అర్ఓ, ఏఆర్ఓ లు వేరు వేరుగా కౌంటర్ లు పెట్టి నామినేషన్లు స్వీకరించాలని నామిని అభ్యర్థులు క్యూ లైన్ లో ఎక్కువ సేపు ఉండకుండా త్వరగా నామినేషన్ స్వీకరించి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాకే రిసీవ్డ్ స్లిప్ అందజేయాలని ఆదేశించారు. సాయంత్రం 5 గంటల వరకు క్యూ లైన్ లో ఉన్న అభ్యర్థులకు టోకెన్ లు అందజేసి నామినేషన్ లు తీసుకోవాలని సాయంత్రం 5 గంటల తర్వాత వచ్చిన వారికి అనుమతించడదని తెలిపారు. క్లస్టర్ కి 100 మీటర్ల లోపు మార్కింగ్ చేసి నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని ఎక్కువ మంది గుమిగూడకుండ చూసుకోవాలని తెలిపారు. ఈ రోజు సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్ని నామినేషన్ లు వచ్చాయని ఆరా తీసి అన్నింటిని టి – పోల్ అప్లోడ్ పూర్తి చేశాకే ఇంటికెళ్ళలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మిగిలిన 9 మండలాల్లో డిసెంబర్ 3 నుండి మూడో విడత నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రవీందర్, జడ్పిసిఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎల్పీఓ లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి 16వ వర్ధంతిని విజయవంతం చేద్దాం:

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి**

**రంగారెడ్డి జిల్లా తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు దారాసత్యం డిమాండ్:**

**హైదరాబాద్: డిసెంబర్ 1, ( అక్షర కలం న్యూస్):**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3న శ్రీకాంతాచారి



ప్రాణత్యాగంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని అలానే శ్రీకాంతాచారి కి ఘనంగా నివాళులు అర్పిస్తామన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం సార్ గారు హాజరవుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఉద్యమకారులు విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులు మరియు జన సమితి నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ వర్ధంతి కార్యక్రమం ఎల్బీనగర్ చౌరస్తా లోని శ్రీకాంత్ చారి విగ్రహం వద్ద జరుగుతుందని ధారసత్యం పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర యువజన కోఆర్డినేటర్ కొత్త రవి రంగారెడ్డి జిల్లా విద్యార్థి జన సమితి అధ్యక్షుడు ఏటిల్లి శేఖర్ యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్ జేఏసీ నాయకులు మాదరి శివ కిరణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

**తిరుపతి,**

తిరుపతి–చెన్నై జాతీయ రహదారి కైలాసపురం సమీపంలో సోమవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి నుంచి తిరుత్తణి వైపు బైక్‌పై వెళ్తున్న దంపతులను బీజీటి కంపెనీకి చెందిన ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. దీంతో బైక్ వెనుక పక్క కుర్చున మహిళ కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. వెంటనే అక్కడున్న వారు 108కు సమాచారం అందిచడంతో ఘటన స్థలానికి చేరుకుని మహిళను నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాపు చేపట్టారు.

## మహిళా వ్యాపారవెత్తకు లైంగిక వేదింపులు

**ఫార్మాకంపెనీ యజమానిపై పోలీస్ కేసు**

**ముంబై,**

ఓ ఫార్మా కంపెనీ యజమాని సమావేశం పేరుతో ఒక మహిళా వ్యాపారవేత్త ను తన కార్యాలయానికి పిలిపించుకుని బెదరించాడు. లొంగదీసుకోవాలని చూడడంతో ఆమె వినకపోవడంతో .. అక్కడ ఆమెను తుపాకీతో బెదిరించి దుస్తులు విప్పించాడు. ఆ తర్వాత ఆమెను నగ్నంగా వీడియోలు తీశాడు. ఇప్పుడు ఆ వీడియోలను అడ్డంపెట్టుకుని లైంగికంగా వేధిస్తున్నాడు. వీడియోలు బయటపెడుతానని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. ముంబైకి చెందిన ఓ మహిళా వ్యాపారవేత్తను ఫ్రాంకో ఇండియన్ ఫార్మాస్యూటికల్ కంపెనీ వ్యవస్థాపక సభ్యుడు, మేనేజింగ్ డైరెక్టర్ అయిన జాయ్ జాన్ పాస్కల్ పోస్ట్ లైంగికంగా వేధిస్తున్నాడు. సమావేశం పేరుతో సదరు మహిళా వ్యాపారిని తన కార్యాలయానికి పిలిపించుకున్న జాయ్.. అక్కడ ఆమెను తుపాకీతో బెదిరించి దుస్తులు విప్పించాడు. అంతేకాదు ఆమెను నగ్నంగా వీడియోలు తీశాడు. ఆపై తన కోరిక తీర్చాలని బలవంతపెట్టాడు. అందుకు ఆమె నిరాకరించడంతో నగ్న వీడియోలు బయటపెడతానని బెదిరించాడు. అందుకు అతనికి మరో నలుగురు వ్యక్తులు సహకరించారు. ఈ ఘటనపై సదరు మహిళా వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసి చూపాం

**పెన్షన్ల పంపిణీ ఎపిలోనే ఎక్కువ**

**రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో ఉన్నాం**

**అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం**

**గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి**

**మహిళలకు ఉచితబస్సు, సిలిండర్లు ఇస్తున్నాం**

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు**

**ఏలూరు,**

సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పింఛన్లకు ఏపీ కంటే ఏ రాష్ట్రం కూడా ఎక్కువ ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లాలోని గోపీనాథపట్నంలో చంద్రబాబు పర్యటించారు. మహిళ నాగలక్ష్మికి పెన్షన్ అందజేశారు. నల్లమాడులో స్టాళ్లను సీఎం, మంత్రులు పరిశీలించారు. అనంతరం ప్రసంగించారు. తాను, తన మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఒకే విధంగా ఆలోచిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ. 1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని వివరించారు. మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట అమలు చేసి చూపుతున్నాం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం అని పునరుద్ఘాటించారు. అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారని చంద్రబాబు తెలిపారు. తమ ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వందమందిలో పదమూడు మందికి పెన్షన్లు ఇస్తున్నామని.. వారిలో 59శాతం మంది మహిళలే ఉన్నారని వివరించారు. తమ ప్రభుత్వానికి కష్టాలు, అప్పులు ఉన్నాయని, ఆదాయం లేదని.. అయినా ఒకేసారి రూ.4వేలకు పింఛన్లు పెంచామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం ముక్కుతూ, మూలుగుతూ రూ. 250ల చొప్పున పెంచిందని విమర్శించారు. జనాభాను పెంచాల్సిన అవసరం ఉందని.. లేకపోతే మిషన్లతో పనిచేయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1650 కోట్లు బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. ఆ బకాయిలను తీర్చడమే కాదని, ఇప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా నాలుగు గంటల్లో పైసలు ఇస్తున్నామని వివరించారు. 25 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు రూ.550 కోట్లు ఉచిత బస్సు పథకానికి ఖర్చు చేశామని వెల్లడించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ఇదిలావుంటే ఏలూరు కలెక్టర్ పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వయంగా తానే గ్రామసభ నిర్వహిస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రజాసమస్యలపై సిబ్బంది కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని కలెక్టర్ వెట్రి సెల్వినినీ సీఎం ప్రశ్నించారు. ఒక గ్రామంలో ఎన్ని టాయిలెట్స్, ఎన్ని ఇళ్లు ఉన్నాయనే కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహించడం లేదని మండిపడ్డారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01:**

జిల్లాలోని మందమర్రి యాపల్ కేకే ఓసి సమీపంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం మందమర్రి మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, స్మశాన వాటిక స్థలం కోసం గత సంవత్సర కాలంగా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ స్థలం కేటాయించకపోవడం సరైనది కాదన్నారు. కేకే ఓసి సమీపంలో స్మశాన వాటిక స్థలం కోసం పట్టణ ప్రజలతో సంతకాల సేకరణ చేపట్టి జిల్లా కలెక్టర్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి లకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ స్మశాన వాటికకు స్థలం కేటాయించక పోవడం బాధాకరమన్నారు. స్మశాన వాటిక లేక పోవడంతో చనిపోయిన వారి అంత్యక్రియల సందర్భంలో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్మశాన వాటికకు త్వరితగతిన స్థలం కేటాయించాలని కోరారు. స్మశాన వాటిక ఏర్పాటులో అలసత్వము జరిగితే తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు రాచర్ల రవి, బోరిగం వెంకటేష్, బొద్దున ఓం ప్రకాష్, రవి కుమార్, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి.. ఎంపీడీవో జలంధర్ రెడ్డి



వలిగొండ డిసెంబర్ 01 అక్షరకలం:ప్రతి నామినేషన్ దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించాలని,వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి, ఎన్నికల అధికారులను ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా మండలంలోని గొల్నేపల్లి,వరకట్ పల్లి క్లస్టర్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మొత్తంలో శాంతియుతంగా నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని,అలాగే పోటీ చేస్తున్న అభ్యర్థులకు అందుబాటులో సౌకర్యాలను ప్రత్యక్షంగా సమీక్షించారు.ఏలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.

# 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి :

**– రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, డిసెంబర్,01)**

సోమవారం హైదరాబాదు నుండి ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, వచ్చిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల సాధారణ పరిశీల కురాలు సీతాలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ




విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, నామినేషన్ల పరిశీలన కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్,ఎస్.ఎస్.టి,ఎం.సి.సి ,ఎన్నికల వ్యయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారుజిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు రాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని, అవసరమైన బ్యాలెట్ బాక్సులను కేటాయించడం జరిగిందని అదేవిధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కూడా సమకూరుస్తున్నట్లు తెలియజేశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు,మైక్రో ఆబ్జర్వర్ లను నియమించనున్నట్లు తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కంట్రోల్ రూమ్,మీడియా సెంటర్ సందర్శణ:



**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, డిసెంబర్, 01)**

కంట్రోల్ రూమ్,మీడియా సెంటర్ ను సందర్శించిన సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ. గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మీడియా సెంటర్ యొక్క పనితీరును,కంట్రోల్ రూమ్ కంప్లైంట్ రిజిస్టర్ పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అధికారులకు అందించాలని అన్నారు. ప్రతిరోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తలను పరిశీలించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) కు సంబంధించిన వార్తలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్,వార్డ్ మెంబర్ లకు గాను నామినేషన్ పత్రం వేసే ముందు అన్ని సరి చూ సుకోవాలి. ..ఇల్లందు ఎంపీడీవో కె. దన్ సింగ్.

**ఇల్లందు / అక్షర కలం :-**



స్థానిక సంస్థలలో సర్పంచ్ గాను వార్డుల అభ్యర్థులగాను పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు తిరస్కరణకు గురికాకుండా చూసుకోవాలని ఇల్లందు ఎంపీడీవో కె. దన్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నామినేషన్ పత్రంలో వయసును సరిచూసుకోవాలని, పోటీ చేసే అభ్యర్థి సంబంధిత ఓటర్ లిస్టులో ఓటర్గా నమోదు ఐ ఉండాలని, కుల ధృవీకరణ పత్రము జత చేసి ఏ స్థానం నుంచి అయితే పోటీ చేస్తున్నాడో ఆ స్థానం యొక్క ఓటరు ప్రతిపాదకుడిగా ఉండాలని ఇల్లందు ఎంపీడీవో కె.థన్ సింగ్ విజ్ఞప్తి చేశారు. డిపాజిట్ సొమ్ముతో పాటు నామినేషన్ పత్రంలోని పార్ట్ 1 లో ప్రతిపాదకుని సంతకం ఉండాలని, పార్ట్ 2,పార్ట్ 3 లోను పోటీ చేసే అభ్యర్థి సంతకం ఉందా లేదా అని సరిచూసుకోవాలని తెలిపారు. అభ్యర్థి నేర చరిత్ర,స్థిర,చర ఆస్తులు విద్యారహతలతో కూడిన అఫ్వడవిట్ లో ఇద్దరు సాక్షుల సంతకం తొ పాటు అభ్యర్థి కూడా సంతకం చేయాలని తెలిపారు. ఎలక్షన్ ఎక్స్పెండచర్ మెయింటైన్ చేస్తానని ఆర్డీవో ముందు డిక్లరేషన్ల లో అభ్యర్థి సంతకం చేయాలని తెలిపారు. నామినేషన్ పత్రంలో ఫామ్ 3, (స్వీయ ప్రకటన),అఫ్డవిట్, అనుబంధం 5, (కొత్త బ్యాంకు అకౌంట్ డిక్లరేషన్) చెక్ లిస్ట్, నో డ్యూ సర్టిఫికెట్ జిపి నుండి తీసుకోవాలని తెలిపారు. బ్యాంకు ఖాతా జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, క్యాస్ట్ సర్టిఫికెట్ లను జతపరచాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు సర్పంచ్ జనరల్ అయితే 2000,ఎస్సీ,బీసీ,ఎస్టీ అయితే 1000 రూపాయలు,వార్డు మెంబర్ జనరల్ ఐతే 500,ఎస్సీ, బీసీ, ఎస్టీ అయితే 250 ? డిపాజిట్ పైకం చెల్లించాలని కోరారు.పైన తెలిపిన విషయాలన్నీ గమనంలోకి ఉంచుకొని అభ్యర్థి నామినేషన్ పత్రము లు తిరస్కరణకు గురి కాకుండా చూసువాలని ఇల్లందు ఎంపీడీవో కె. దన్ సింగ్ పోటీ చేసే అభ్యర్థులకు సూచనలు చేశారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పైళ్ళ పద్మ మోహన్ రెడ్డి



**వలిగొండ డిసెంబర్ 01 అక్షరకలం:**

పహిల్వాన్ పూర్ గ్రామసర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పైళ్ళ పద్మ మోహన్ రెడ్డి,నామినేషన్ దాఖలు వేశారు.సోమవారం పైల్వాన్ పూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు,మహిళలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి రెడ్లరేపాక క్లస్టర్ లో నామినేషన్ వేశారు.గ్రామ ప్రజల మద్దతుతో ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు.ఈ గ్రామానికి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సేవ చేసే అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలందరిని,మహిళలని, విద్యావంతులను గ్రామ ప్రజలు అందరు ఆదరించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించగలరని,నాతోపాటు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటి జంగారెడ్డి,తుమ్మల వెంకట్ రెడ్డి,రామ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి,శ్రీశైలం రెడ్డి,బద్దం సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# అదుపుతప్పి షాపులోకి దూసుకెళ్లిన డీసీఎం

**నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం, (డిసెంబర్ 1)**



నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది నల్గొండ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న డీసీఎం వాహనం నార్కట్ పల్లి పట్టణంలో నలగొండ చౌరస్తా వద్ద అదుపు తప్పి ఎదురుగా ఉన్న షాప్ లోకి దూసుకు వెళ్లింది. చౌరస్తాలో డీసీఎం టర్నింగ్ చేస్తుండగా అదుపు తప్పినట్లు తెలుస్తోంది ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని గాయాలైన వారిని స్థానిక కామినేని హాస్పిటల్ కు తరలించారు. ఈ ప్రమాదం పై నార్కట్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ప్రాథమిక సమాచారం..

# ఆరు న దేవరకొండలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**–జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**–ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష**

**–ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**





ఈనెల 6 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, దేవరకొండ మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం దేవరకొండకు వస్తున్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు సోమవారం పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఆర్డిఓ కార్యాలయంలో అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న పనులు, హేలిపాడ్, బహిరంగ సభ, తదితర అంశాలపై ఆమె చర్చించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి కి లోబడి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని అధికారులకు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాకూడదని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎం కె ఆర్ కాలేజ్ పరిసరాలు, అలాగే ముదిగొండ రోడ్ లో హెలిప్యాడ్, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, పబ్లిక్ మీటింగ్ స్థలాలను పరిశీలించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అదనపు ఎస్ పి వెంకటేశ్వర్లు, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, డి ఎస్ పి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, ట్రాన్స్కో, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, తదితర శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపణ:

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్, 01)**



మక్తల్ నియోజకవర్గం : ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు.. స్థానిక ఎమ్మెల్యే %డ% మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి తో



కలసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన టీపీసీసీ అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ .ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) మేఘా రెడ్డి , బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి , స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి , గద్వాల మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య తదితరులు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ గారు, ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా , జిల్లా వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ గౌడ్ , అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి గారు, అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ , ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ గారు, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీను , మక్తల్ నియోజకవర్గ మాజీ యువజన కాంగ్రెస్ నాయకులు తులసి రాజు యాదవ్, వివిధ విభాగాల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు క్రీడా పోటీలు

**అక్షరకలం – నల్గొండ టౌన్**

మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ నల్గొండ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3న పురస్కరించుకొని సోమవారం 18 సంవత్సరాలు లోపు విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, డివైస్




ఓ అక్బర్ అలీ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి విమల పాల్గొని మాట్లాడారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 5వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. డిసెంబర్ 3న 18 సంవత్సరాలు పైబడిన 54 ఏళ్లు లోబడిన దివ్యాంగ యువతి, యువకులకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, కాబట్టి దివ్యంగా సోదరి, సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఐసిడిసి పిడి కృష్ణవేణి కోరారు.

# సమన్వయంతో పనిచేయండి : డీసీసీ అధ్యక్షుడికి మంత్రి పొంగులేటి పిలుపు





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ... వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేయనున్న రేషన్ డీలర్ ను రద్దు చేయండి

**చిట్యాల : అక్షర కలం ( డిసెంబర్ 1 )**



నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని నిబంధనలకు విరుద్ధంగా నియమించిన నూతన రేషన్ డీలర్ ను తొలగించి నోటిఫికేషన్ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కునూరు సంజయ్ దాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ లు సోమవారం మండల ఇన్చార్జి తాసిల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఐదవ రేషన్ డీలర్ ను నోటిఫికేషన్ వేయకుండా, ఎలాంటి అర్హత పరీక్షలు నిర్వహించకుండా, ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా స్థానికేతర్లను డీలర్ గా నియమించడం చట్ట విరుద్ధమని దీనిని వెంటనే రద్దుచేసి నిబంధనలకు అనుగుణంగా నోటిఫికేషన్ వేసి అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చిట్యాల పట్టణ కేంద్రంలోని 4వ డీలర్ గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్నప్పటికీ మూడవ డీలర్కే అదనపు బాధ్యతలు అప్పజెప్పి నడిపిస్తున్నారని దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే నాలుగో షాపు డీలర్ ను నియమించి సమస్యను పరిష్కరించాలని కోరారు లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు..

# మంత్రోనిపల్లి గ్రామ సర్పంచ్ గా ఎం. నర్సింలు నామినేషన్ దాఖలు:



**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01,)**

ధన్వాడ: నారాయణపేట జిల్లా కేంద్రంలోని ధన్వాడ మండల పరిధిలో గల మంత్రోని పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎం.నర్సింలు భారీ ఎత్తున కార్యకర్తల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కోసం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. మంత్రోని పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఎం.నర్సింలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దలు స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## పూసల్పహడ్ గ్రామ సర్పంచ్ బరిలో నాగరాజు గౌడ్ ,నామినేషన్ దాఖలు :

**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా, ప్రతినిధి ,డిసెంబర్ 01,)**



నారాయణపేట జిల్లా కేంద్రంలో మరికల్ మండల పరిధిలోని పూసలపాడు గ్రామానికి చెందిన నాగరాజుగౌడ్ అనే వ్యక్తి , మాధవరం క్లస్టర్ కేంద్రంలో సోమవారం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ విషయమై వారు మాట్లాడుతూ తన నామినేషన్ కు తనకు సహకరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, నర్సింలు, బాలకృష్ణారెడ్డి అనంతరెడ్డి నాగరాజు గౌడు,మల్లేష్ గౌడ్, శ్రీనివాసులు, వెంకటయ్య, చంద్రారెడ్డి, పాలె ఆంజనేయులు, బుచ్చన్న, నాగరాజు, బాలగౌడ్, తదితర నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాలమూరు బిడ్డగా ఈ గడ్డను అభివృద్ధి చేస్తా

**బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు**

**దశాబ్దాల జిల్లా కరువును పారదోలుతా**

**గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం**

**ఉమ్మడి ఎపిలోనూ..**

**తెలంగాణలోనూ జిల్లా నిర్లక్ష్యం**

**నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తా**

**సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది**

**మక్తల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి**

**నారాయణపేట, అక్షరకలం ప్రతినిధి**



పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన





ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళు పూర్తికావొస్తుంది. రెండేళ్ల విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు సీఎం అయ్యారు. ఆ తర్వాత 75 ఏళ్లలో ఎవరూ కాలేదు. ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ రాష్ట్ర సీఎంగా మీ ముందు నిలబడ్డారు. పాలమూరుకు ఏది కావాలన్నా చేసి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. దశాబ్దాలుగా పాలమూరు జిల్లా కరవు, వలసలకు మాత్రమే పేరు పొందింది. ఇక్కడి నుంచి ఎంపీగా చేసిన మాజీ సీఎం కెసిఆర్ కూడా ఈ జిల్లాకు ఏం చేయలేదు. ప్రాజెక్టులను పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. ఈసారి పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ఆ అప్పులు తీరుస్తూనే.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించొద్దు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవాళ్లను గెలిపిస్తే.. గ్రామం అభివృద్ధి చెందదు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి. ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించాం. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాం. ఈ ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకున్నారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకొచ్చాం. పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా.. ఇక్కడి నేలకు నీళ్లు అందలేదు.



మాయగాళ్ల మాటలు విని.. ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు. ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌లను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నాం అని సిఎం రేవంత్ అన్నారు. మక్తల్ పర్యటనలో భాగంగా రూ.200 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనాలు, మక్తల్-నారాయణపేట మధ్య నాలుగు లైన్ల రోడ్డు, మక్తల్‌లో క్రీడాభవనం తదితర అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనపర్తి జిల్లా ఆత్మకూరులో పర్యటించారు. రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జూరాల దిగువన హైలెవల్ వంతెన నిర్మాణం, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం వంటివి ఇందులో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణ సిద్ధించిన తర్వాత కూడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పట్టించుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే.. ఆటోడ్రైవర్లను మాజీ మంత్రి కేటీఆర్ అండ్ కో రెచ్చగొట్టి తమ మీదకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు సీఎం. తమ ప్రభుత్వంలో పేదలకు కూడా సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తుచేశారు. మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పాలమూరును ఆదర్శంగా మారుస్తామని వివరించారు. ఎన్ని నిధులు కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధమని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వంలో ఇరిగేషన్‌తో పాటు ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి పేద బిడ్డకు చదువు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు ప్రారంభించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటిదాకా మక్తల్ నారాయణపేట కొడంగల్‌కు సాగునీరు ఇవ్వాలని ఎవ్వరికీ అనిపించలేదు. కానీ 12 మందిని మీరు ఆశీర్వదించి పంపిస్తే నాకు ఇక్కడి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది. మన కష్టాలను తీర్చేందుకు ఎవ్వరూ బాధ్యత తీసుకోలేదు. కానీ మీ సోదరుడిగా.. మీతో పాటు పెరిగిన బిడ్డగా సీఎంగా వచ్చాను. పాలమూరు గడ్డ ప్రేమిస్తే ప్రాణం ఇస్తుంది. కానీ మోసగిస్తే పాతాళానికి తొక్కింది.. ఇది కేసీఆర్ విషయంలో జరిగింది. గతంలో కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించి.. సీఎంగా చేస్తే.. మన జిల్లాలో ఎలాంటి ప్రాజెక్టు పూర్తి చేయలేదు. రూ.12 కోట్లు కేటాయించి సంగంబండ రిజర్వాయర్ పూర్తి చేయలేదు. అందుకే ఎవరికో పెద్దరికం ఇవ్వొద్దని.. మన బిడ్డ సీఎంగా ఉండాలని మీరు కోరుకున్నారు. మంత్రి మండలి సహకారంతో.. ఇక్కడ అన్ని ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తున్నాం.. గతంలో జీవో నెంబరు-69 ద్వారా వచ్చిన నారాయణపేట - కొడంగల్ ప్రాజెక్టును పక్కన పెట్టారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తున్నాం. ఇప్పటికీ కొంతమంది అడ్డంకులు పెట్టారు.. కానీ మా మంత్రి వాకిటి శ్రీహరి రైతులతో మాట్లాడి.. ఎకరానికి రూ.20 లక్షల పరిహారంతో 95 శాతం మంది రైతులు భూములు ఇవ్వడానికి ఒప్పుకోవడంతో పనులు ప్రారంభించాం. ఇది నా జీవితంలో చాలా సంతోషకరమైన విషయం. రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.. ఈ ప్రాజెక్టుకు ఎవరైనా అడ్డుపడితే ఊరుకోం' అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. 'విద్యాభివృద్ధి కూడా ముఖ్యం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను రూ. 200 కోట్లతో ఏర్పాటు చేశాం. యెన్నం శ్రీనివాస్ రెడ్డి అడిగిన వెంటనే ట్రిపుల్ ఐటీ కాలేజీ తెచ్చాం.. పాలమూరు విశ్వవిద్యాలయంలో కావాల్సిన కోర్సులన్నీ తెచ్చా.. పాలమూరు జిల్లా విద్యాపరంగా రాష్ట్రానికి మోడల్‌గా ఉండాలి. సన్నబియ్యం, ఫ్రీ కరెంట్, ఫ్రీ బస్సు అన్నీ అమలు చేస్తున్నాం.. ఇది చాలదన్నట్లు మా ఆడబిడ్డలు పెట్రోల్ బంకులు, వెయ్యి బస్సులకు యజమానులు అయ్యారు. అంబానీ, అదానీలకు సమానంగా హై టెక్ సిటీలో మా అక్కలకు స్టాల్స్ వచ్చాయి. మీరు ఒక్కసారి ఆశీర్వదిస్తే ఇవన్నీ సాధ్యమయ్యాయి. అందుకే మాకు అండగా ఉన్న పాలమూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. మా మాదిగ సోదరులు వర్గీకరణ కోసం చేయని పోరాటంలేదు.. కానీ సుప్రీంకోర్టు తీర్పు వెంటనే నేను వర్గీకరణ చేసి మాల, మాదిగ పంచాయితీ లేకుండా చేసి చూపించా. బీసీ లెక్క చేసి.. దేశానికి ఆదర్శంగా నిలిచాం. సంక్షోభం దిశలో ఉన్న రాష్ట్రాన్ని సక్కగా చేస్తున్నా. స్థానిక ఎన్నికలపై మాట్లాడుతూ.. కాళ్లల్లో కట్టెలు పెట్టే వారిని సర్పంచులుగా గెలిపిస్తే.. మళ్లీ అడ్డంకులు సృష్టిస్తారు. డిసెంబరు 8, 9వ తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ పెట్టుకుని.. మన తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుదాం. ఇన్ని చేస్తుంటే.. మీరు సర్పంచులుగా వేరే వారిని గెలిపిస్తే.. అభివృద్ధిని అడ్డుకుంటారు. పార్టీలను పదేళ్లు పక్కన పెడదాం.. మన పాలమూరును అభివృద్ధి చేసుకుందాం. ఈ గడ్డ దేశానికి జైపాల్‌రెడ్డి లాంటి నాయకుడిని.. మనకు బూర్గుల రామకృష్ణారావు లాటి తొలి సీఎంను ఇచ్చింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే మమ్మల్ని గెలిపించారో.. ఇప్పుడు సర్పంచులుగా కాంగ్రెస్ నేతలను ఆశీర్వదించి.. మన ప్రభుత్వ అభివృద్ధిని కొనసాగించాలి. మీ అందరి ఆశీర్వాదం తీసుకుని తెలంగాణ రాష్ట్రం మొత్తం తిరుగుతా' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

# నేడు జిల్లా స్థాయి క్రీడా పోటీలు

అక్షరకలం నల్గొండ టౌన్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని నేడు జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు పైబడి 54 ఏళ్ల లోపు వయసు గల దివ్యాంగులకి మేకల అభినవ్ స్టేడియం నందు ఉదయం 10 గంటలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# రామగుండంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు

## పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01:



రామగుండం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం గత రెండు సంవత్సరాలుగా తీవ్రంగా కృషి చేస్తున్నట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఎయిర్ పోర్ట్ ఏర్పాటులో కీలకమైన మరో ముందడుగు వేసినట్లు ఆయన తెలిపారు. ఎయిర్ పోర్ట్ కోసం అనేకసార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడు ని ప్రత్యక్షంగా కలిసి మాట్లాడిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. మొదట ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన సైట్‌లో కొండలు ఉండటం, అడ్డంకులు ఉండటంతో లొకేషన్‌ను రిజెక్ట్ చేశారని, వారిపై ఒత్తిడి చేసి, ప్రీ–ఫీజిబిలిటీ స్టడీని కొత్త లొకేషన్‌పై నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 50 లక్షల రూపాయలు ప్రీ–ఫీజిబిలిటీ స్టడీ కోసం సెంటర్‌కు చెల్లించామన్నారు. స్టడీ వేగవంతం చేయడానికి సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీలో మంత్రి రామ్మోహన్ నాయుడును మరోసారి కలిసి చర్చలు జరుపగా డిసెంబర్ 3, 4 తేదీలలో ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా టీమ్ రామగుండం ప్రాంతాన్ని సందర్శించి, కొత్త ల్యాండ్ సర్వే చేస్తుందని, ప్రీ–ఫీజిబిలిటీ స్టడీ పూర్తయ్యాక భూసేకరణ, తుది నిర్ణయాలకు వెళ్లే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎయిర్పోర్ట్ స్థాపన తో రామగుండం, సింగరేణి ప్రాంతాలతో పాటు పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్, జిల్లాలు, పరిసర ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. రామగుండంలో ఎయిర్‌పోర్ట్ సాధించే వరకు నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారులను అభినందించిన జిఎం రాధాకృష్ణ



మందమర్రి/ చెన్నూర్ డిసెంబర్ 01 అక్షర కలం ప్రతినిధి:-

గత నెల 28, నుండి 30 తేదీ వరకు జరిగిన ఇంటర్ కంపెనీ కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ లో సింగరేణి జట్టు ఫైనల్ లో వెస్ట్రన్ కోల్ ఫీల్డ్ మహారాష్ట్ర మీద ఓటమి చెంది, రన్నర్స్ గా నిలిచి సిల్వర్ మెడల్ ని సాధించింది. ఈ సిల్వర్ మెడల్ గెలిచిన సింగరేణి టీం లో మందమర్రి క్రీడాకారులు శివకృష్ణ సీనియర్ మైనింగ్ సర్దార్ కేకే5 , రమేష్ సీనియర్ మైనింగ్ సర్దార్ కాసిపేట2 లు ఉన్నారు. వీరిని మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సోమవారం అభినందించారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్




ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరమని అర్హులైన నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకానికి దరఖాస్తు చేసుకునే పట్టణ ప్రజలు నేరుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమ, మంగళ, బుధ వారాల్లో తమ దరఖాస్తులను అందచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, బ్లాక్ కాంగ్రెస్




అధ్యక్షులు గందె రామ్ చందర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాయ తిరుపతి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్, నాయకులు రాయబారపు కిరణ్, బొలిశెట్టి వేణు, సాగర్, సాయి, శివ, మహేష్ లు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో పనిచేసి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుందాం...

– నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...



కొల్చారం, డిసెంబర్ 01(అక్షర కలం):-

మండల కేంద్రమైన కొల్చారంలోని బాబా ఫంక్షన్ హాల్ లో సోమవారం మండల శాఖ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎన్నికలలో పార్టీ మద్దతుతో పోటీ చేయబోయే నాయకులు, వారిని బలపరచడానికి వచ్చిన కార్యకర్తలు చేసిన జై తెలంగాణ నినాదంతో ఫంక్షన్ హాల్ ప్రాంగణమంతా హోరెత్తింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ లోపాలను ఎత్తిచూపుతూ బి ఆర్ ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, సమిష్టి కృషితో పార్టీ మద్దతు దారులను గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ లోపాలను ఎత్తిచూపారు. పోటీదారులు అంతర్గత కలహాలు లేకుండా ఐక్యమత్యంతో ముందుకు సాగాలన్నారు. స్థానిక ఎన్నికలే రేపటి రాష్ట్ర ప్రభుత్వ గెలుపుకు నాంది అని, ఈ ఎన్నికలలో గెలుపు సాధించి రాబోయే శాసనసభ ఎన్నికలకు మార్గం సుగమం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, సంతోష్, మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తాడూరి లలిత నామినేషన్

వలిగొండ డిసెంబర్ 01 అక్షరకలం:



స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా రెండో విడతలో రెండవ రోజు మండల పరిధిలోని సంగెం గ్రామ టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తాడూరి లలిత లింగస్వామి సోమవారం వర్కట్ పల్లి నామినేషన్ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగెం గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సంగెం సర్పంచ్ గా అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తాడూరి లలిత లింగస్వామి అన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు : పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అదేవిధంగా అర్ధరాత్రి సమయాల్లో తిరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రలను పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారని తెలిపారు. విజుబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయాని, అందులో భాగంగానే అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, హొటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.

# 300 కోట్లు ముంచిన ట్వెల్త్ క్యాపిటల్ ఫైనాన్స్ డైరెక్టర్ ఇంటిముందు ఆందోళన చేసిన బాధితులు

అక్షరకలం – నల్గొండ టౌన్

హైదరాబాద్ నల్గొండ పరిసర ప్రాంతాలలో అధిక వడ్డీ ఆశ చూపి సుమారు 300 కోట్ల రూపాయలు డైరెక్టర్ల ద్వారా వసూలు చేసి బోర్డు తిప్పేసిన 12 క్యాపిటల్ ఫైనాన్స్ డైరెక్టర్ ఇంటిముందు బాధితులు సోమవారం ఆందోళన నిర్వహించారు. ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో పోలీసులు డైరెక్టర్ ను అదుపులోకి తీసుకొని ఆందోళనకారులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి చర్చలు జరుపుతున్నారు. బాధితులు తెలియజేసిన వివరణ ప్రకారం హైదరాబాద్ మియాపూర్ లో 12 కాపిటల్ ఫైనాన్స్ కంపెనీ ఏర్పాటు చేసి దానికి 12 మంది డైరెక్టర్లు నియమించి రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నామని చెప్పి 100 కి నాలుగు రూపాయల వడ్డీ చొప్పున డైరెక్టర్ల ద్వారా 300 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు సమాచారం.



బాధితులకు 25 నెలల తర్వాత అసలు వడ్డీ ఇచ్చే విధంగా అగ్రిమెంట్ ఇచ్చారని కానీ ఆరు నెలలకే బోర్డు తిప్పేసారని బాధితులు వారికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని ఆరోపించారు. హైదరాబాద్ రామంతపూర్ కు చెందిన రాచాల లలిత తన ప్లాట్లు బంగారం అమ్మి కోటి ఆరు లక్షల రూపాయలు ఇచ్చారని ఇంతవరకు ఒక్క రూపాయి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీనితో తన భర్త అనారోగ్యం పాలయ్యాడని తాము చితికిపోయాయని తమ డబ్బులు తమకు ఇప్పించాలని దీనంగా వేడుకుంటుంది. అయితే పోలీసులు, ప్రభుత్వం అధిక వడ్డీ ఆశకు పోయి డబ్బు చెల్లించవద్దని ఎన్నిసార్లు చెప్పినా ప్రజలలో మార్పు రావడంలేదు.

# తెలంగాణలో తొలి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం ప్రజలకు అంకితం.

చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:



డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. రేపు జరగనున్న ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం ఉండకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు. దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయి. డిసెంబర్ 2 మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది. మౌలిక సదుపాయాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దిన యూనివర్సిటీ ప్రాంగణం ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచింది. కొత్తగూడెం ప్రాంతం విస్తారంగా కలిగిన బొగ్గు గనులు, ఖనిజ వనరులు, భూమి అంతర్గత నిర్మాణాలకు సంబంధించిన విశిష్టతల నేపథ్యంలో, గతంలో స్థాపించబడిన మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఆధునిక భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ఈ విద్యాసంస్థ ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులతో పాటు దేశమంతటా ఉన్న విద్యార్థులకు అత్యున్నత శాస్త్రీయ పరిశోధనా అవకాశాలను అందించనుంది. జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వంటి కీలక విభాగాలతో కూడిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటి ద్వారా ఖనిజ అన్వేషణ, భూకంప శాస్త్రం, హైడ్రోజియాలజీ, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విద్యార్థులు ప్రామాణిక జ్ఞానం, ఆధునిక పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుంది. కోల్ మైన్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రాంత ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూకంప విశ్లేషణ, వరదల అధ్యయనం, భూగర్భ జలాల పరిశోధన, ఖనిజ సంపద అన్వేషణకు శాస్త్రీయ వేదికగా ఈ విశ్వవిద్యాలయం నిలవనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం స్థాపన తెలంగాణ విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. ఈ ప్రాంత భౌగోళిక ప్రత్యేకతలు, ఖనిజ సంపద, పర్యావరణ వైవిధ్యం భూవిజ్ఞాన రంగానికి అమూల్యమైన వనరు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు శాస్త్రీయ ప్రపంచంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని తెలిపారు. భూగర్భ జలాలు, ఖనిజ సంపద నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక రంగాలకు నిపుణులను తీర్చిదిద్దడంలో ఈ వర్సిటీ కేంద్ర పాత్ర పోషిస్తుంది అని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ శాస్త్రీయ అభివృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని రాసే చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ

## గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోడి శ్రీనివాసులు



అక్షరకలం చండూరు

ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తామని గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోటి శ్రీనివాస లు తెలిపారు. రెండు సంవత్సరాల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వీళ్ళందరికీ రెండు సంవత్సరాల నిత్యావసర సరుకులు ఇస్తామని గతంలో చెప్పిన ప్రకారంగా సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, పాలకూరి కిరణ్, ఆనంద్, నజీర్, వెంకటేశ్వర్లు, యాలాద్రి, కోటేష్, బోడ యాదయ్య, వెంకన్న, బోడ సాయిరామ్, ప్రేమ్ కుమార్, బుషిపాక యాదగిరి, ఆంజనేయులు, లింగస్వామి, చంద్రశేఖర్, గిరి, నాగరాజు, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో 68 శాతం బొగ్గు ఉత్పత్తి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01:



జిల్లాలోని మందమర్రి ఏరియాలో నవంబర్ మాసానికి గాను నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి 68 శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. సోమవారం జిఎం కార్యాలయంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. కేకే 5 గనిలో 20 వేల టన్నులకు గాను 18690 టన్నులు 93 శాతం, కాసిపేట గనిలో 20500 టన్నులకు గాను 12936 టన్నులు 63 శాతం, కాసిపేట 2 గనిలో 17 వేల టన్నులకు గాను 13212 టన్నులు 78 శాతం, శాంతిఖని లో 10వేల టన్నుల గాను 1429 టన్నులు 14 శాతం, కేకే ఓసీపి లో 1.9 లక్షల టన్నులకు గాను 1.2 లక్షల టన్నులు 68 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. భూగర్భ గనుల్లో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని, యూనియన్ నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకుల సహకారంతో భూగర్భ గనుల్లో 100 శాతం బొగ్గు ఉత్పతి సాధించడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.

# సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి ..

**అక్షర కలం నల్లగొండ జిల్లా**



గ్రామపంచాయతీ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు నియోగించుకుంటకు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి లోబడి నడుచుకోవాలని జిల్లా ఎస్పీ గారు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన పెద్దవూర, హాలియా,పులిమామిడి గ్రామాలలోని ప్రజలకు ఎన్నికల నిబంధనల పైన అవగాహన కార్యక్రమం



ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీలో ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి విభేదాలకు పోకుండా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఎన్నికలు వచ్చిపోతుంటాయి గ్రామంలో ఉండాల్సినవి ప్రజలు,కావున ప్రజలు అందరూ కలిసి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుటకు దూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రశాంతగా ఓటు వినియోగించుకొని వెళ్లాలని అన్నారు. గత ఎన్నికల్లో గొడవలు సృష్టించే వారిని ఇప్పటికే బైండవ చేయడం జరిగిందని వారి పై ప్రత్యేక నిఘా ఏర్పటు చేశామని అన్నారు. మళ్ళీ గొడవలకు కారకులు అయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో నగదు, మద్యం,ఉచిత పంపిణీలు లాంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే మద్యం,నగదు ఉచితాలు పంపిణి చేయకూడని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి గారు కోరారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ డియస్పి రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీష్ రెడ్డి, హాలియా ఎస్. ఐ సాయి ప్రశాంత్,పెద్దవూర ఎస్.ఐ ప్రసాద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయాలి..



**అక్షర కలం నాగార్జునసాగర్**

జర్నలిస్టుల సమస్యలపై డిసెంబర్ 3వ తేదీన హైదరాబాదులోని సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే మహా ధర్నా కు జర్నలిస్టులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్య బీమా, ఇంటి స్థలాలు తదితర సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన జర్నలిస్టుల సమస్యలు తీర్చలేదని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. డిసెంబర్ 3వ తేదీన జరిగే మహా ధర్నాకు జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు పాకాల నరసింహ , ప్రకాష్ ముదిరాజ్ , రవీందర్ , రాజు ,అప్పారావు , విజయ్ సత్యనారాయణ ,శ్యామ్ , గోరంట్ల ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ ఫ్రీ నల్గొండ మన లక్ష్యం

**అక్షర కలం నల్లగొండ**

నాగార్జున ప్రభుత్వ కళాశాల(అటానమస్ అధ్వర్యంలో యన్ యస్ యస్ యూనిట్స్ జువాలజి డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా.సముద్రాల ఉపేందర్ గారి అధ్యక్షతన ఎయిడ్స్ పై అవగాహన కలిగిస్తూ జరిగిన కార్యక్రమంలో కంటి వైద్యులు,సివిల్ సర్జన్ స్పెషలిస్ట్,నల్గొండ ఐ ర్ సి ఎస్ వైస్ ప్రెసిడెంట్ డా.పుల్లారావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. వీరు మాట్లాడుతూ అవసర పరిస్థితులలో రక్తమార్పిడి ,సిరంజీలు మరియు పచ్చబొట్ల కు వాడే నిడిల్స్ విషయంలో సురక్షిత పద్ధతులను పాటిస్తూ విశృంఖల శృంగారాన్ని కి దూరంగా ఉండాలని అని హెచ్ఐవి /ఎయిడ్స్ పేషెంట్స్ ను దయతో చూడాలని మానవతా హృదయముతో మెలగాలని,అవగాహన తో ఎయిడ్స్ ను నివారించ వచ్చుని అన్నారు .ఈ కార్యక్రమంలో యన్ యస్ యస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ , యమ్ వెంకట రెడ్డి ,యన్




కోటయ్య , కె శివరాణి, డా.ఏ.మల్లేశం, డా.బి.అనిల్ కుమార్,యమ్ సావిత్రి, డా.వెల్దండి శ్రీధర్, డా జ్యోస్న బోధన మరియు బోధనేతర సిబ్బంది యన్ యస్ యస్ వాలంటీర్స్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రేమ పేరుతో బాల్యం హద్దులు దాటుతోంది

## సఖ్యత-వన్ స్టెప్ సెంటర్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01:**

బాల్యం అనేది జీవితంలో అతి పవిత్రమైన దశ. ఈ కాలంలో పిల్లలు అమాయకులు, భావోద్వేగంగా సున్నితులు, ప్రభావితమయ్యే స్వభావం కలవారు. కానీ నేటి సమాజంలో ప్రేమ అనే భావనను తప్పుగా అర్థం చేసుకోవటం వల్ల పిల్లల బాల్యం తన సహజ హద్దులను దాటి పోతున్నదని మనం గమనిస్తున్నాం. చిన్న వయస్సులోనే ప్రేమ పేరుతో పెద్దల భావజాలం, ప్రవర్తన, సంబంధాలు పిల్లల జీవితాల్లోకి చొరబడటం ఆందోళనకరమైన విషయం.

### సోషల్ మీడియా ప్రభావం

టెలివిజన్, సినిమాలు, సోషల్ మీడియా ఇవన్నీ ప్రేమను ఆకర్షణీయంగా చూపుతూ పిల్లల మనసుల్లో దాని పట్ల ముందస్తు ఆకర్షణ కలిగిస్తున్నాయి. కథలు, పాటలు, డ్యాన్స్‌లు అన్నీ ప్రేమను ప్రధానంగా చూపించడం వల్ల చిన్నపిల్లలలోనే పెద్దల భావాలు ముడిపడుతున్నాయి. ఫోన్, చాట్, రీల్స్ ప్రపంచం వారిని చూపు దాటిన సంబంధాలవైపు నెడుతోంది.

### పెద్దవారిలా నటించేలా ప్రేరణ

సోషల్ మీడియాలో క్యూట్ కపుల్ వీడియోలు, స్కూల్ లవ్ స్టోరీలు వంటి కంటెంట్ పిల్లల్ని పెద్దవారిలా నటించేలా ప్రేరేపిస్తోంది. క్లాస్మేట్స్ మధ్య ప్రేమ అనే పదం సరదాగా



మొదలై, చివరికి భావోద్వేగంగా భారమైన సంబంధాల్లా మారుతోంది. ఇంకా భావాలను అర్థం చేసుకునే వయస్సు రాని ఈ చిన్నపిల్లల్లో మానసిక గందరగోళం, చదువుపై దృష్టి చెదిరిపోవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయి.

### కుటుంబాల్లో పర్యవేక్షణ లోపం

తల్లిదండ్రులు ఉద్యోగాల ఒత్తిడి లేదా అతి స్వేచ్ఛ ఇవ్వడం వల్ల పిల్లలకు సరైన మార్గనిర్దేశం లేకుండా పోతుంది. వారు చూస్తున్నది, మాట్లాడుతున్నది, ఎవరి సాంగత్యంలో ఉన్నారన్నది పర్యవేక్షించకపోవడం వల్ల పిల్లలలో అలసత్వపు ప్రేమ సంబంధాలు పెరుగుతున్నాయి.

### వయస్సుకు మించి భావోద్వేగ,

### భారమైన భావాలు

ప్రేమ అంటే ఏమిటో అర్థం చేసుకునే వయస్సుకు రాకముందే పిల్లలు ఒకరిపై ఒకరు బాధ్యత, అసూయ, సొంతం చేసుకోవాలనే కోరిక వంటి భారమైన భావాలను అనుభవిస్తున్నారు. ఇవి వారి మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతూ ఆందోళన, డిప్రెషన్, కోపం వంటి సమస్యలకు దారితీస్తున్నాయి.

### భవిష్యత్తు లక్ష్యాలపై ప్రభావం

భవిష్యత్ చిన్న వయస్సులోనే భావోద్వేగాల్లో ఇరుక్కుపోవడం వల్ల వారి చదువు, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్తు లక్ష్యాలు అన్నీ అటకెక్కుతాయి. స్కూల్ లవ్ పేరుతో జరిగిన గొడవలు, తగాదాలు, కొన్నిసార్లు హింసకూడా మనం వినే పరిస్థితి దురదృష్టకరం.

### నియంత్రణ మార్గాలు

తల్లిదండ్రులు పిల్లలతో మాట్లాడి, సంబంధాలపై సరైన అవగాహన ఇవ్వాలి.
సోషల్ మీడియా వినియోగాన్ని నియంత్రించాలి. పాఠశాలల్లో లైఫ్ స్కిల్స్, ఎమోషనల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలి. ప్రేమ అంటే బాధ్యత, గౌరవం, వయస్సుకు తగ్గ భావన అని నేర్పాలి. పిల్లలకు చదువు, క్రీడలు, కళలు వంటి సానుకూల కార్యక్రమాల్లో పాల్గొనడానికి ప్రోత్సాహం ఇవ్వాలి.

**అడ్వకేట్ రాజలింగు మోతె - 9676761221**

# భగవద్గీత జయంతి సందర్భంగా భాగ్యనగర్ స్కూల్ విద్యార్థులకు బహుమతులను అందజేసిన డాక్టర్ సతీష్ ఖండేల్వాల్.



**ఇల్లందు / అక్షర కలం:-**

అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతికుంజ్ హరిద్వార్ సందర్భంగా సంచారకురాలు ఆదరణీయ శైల్ దీదీ జన్మదినం, %ఽ% భగవద్గీత జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం కారేపల్లి మండలంలోని కారేపల్లి మండలంలోని భాగ్యనగర్ తాండా భాగ్యనగర్ స్కూల్ లో గాయత్రి పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ గీతాజయంతి విశిష్టత ఖమ్మంలో నిర్వహించుచున్న108 కుండముల గాయత్రి మహాయజ్ఞము వివరాలు తెలుపుతూ విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేష్, ఉపాధ్యాయనీయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ నామినేషన్ల కోసం సిద్ధంగా ఉన్న అధికారులు

. డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బందోబస్తు

. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 1:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ క్లస్టర్ బాబు క్యాంప్ క్లస్టర్ రుద్రంపూర్ క్లస్టర్ పెనగడప క్లస్టర్ త్రీ ఇంక్లైన్ క్లస్టర్ లలో జోరుగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు. సర్పంచ్ ఎన్నికలు పురస్కరించుకొని డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసులు ఈ సందర్భంగా రుద్రంపూర్ క్లస్టర్ పెనగడప క్లస్టర్ రింగ్ క్లీన్ క్లస్టర్లలో సర్పంచ్ అభ్యర్థులు వార్డు నెంబర్లు వివిధ పార్టీల వారు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. విద్యానగర్ క్లస్టర్ లో విద్యానగర్ కాలనీ చుంచుపల్లి నందు తండ వెంకటేశ్వర కాలనీ బాబు క్యాంప్ క్లస్టర్ లో బాబు క్యాంప్ ఎన్ కె నగర్ (బాధావత్ తండా) రామాంజనేయ కాలనీ రుద్రంపూర్ క్లస్టర్లో గౌతమ్ పూర్ రుద్రంపూర్ ధన్బాద్ ఉండగా పెనగడప క్లస్టర్లు రాంపురం అంబేద్కర్ నగర్ వెంకటేష్ గాని పెనగడప ఉన్నాయి అదేవిధంగా త్రీక్లైన్ క్లస్టర్లు త్రీ ఇంక్లైన్ పెనుబల్లి ప్రశాంత్ నగర్. ఫోర్ ఇంక్లైన్ లలో నామినేషన్లు దాఖలు అయినాయి రుద్రంపూర్ క్లస్టర్ లో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినారు. వార్డు నెంబర్లుగా పలువురు అభ్యర్థులు నామినేషన్ వేసినారు. పెనుగడప క్లస్టర్లు సర్పంచ్ అభ్యర్థులు వార్డు నెంబర్లు నామినేషన్లు దాఖలు అయినాయి మండలంలో ఉన్న అన్ని క్లస్టర్లు సర్పంచ్ అభ్యర్థులు వార్డు నెంబర్లు వివిధ పార్టీల వారు నామినేషన్లు దాఖలు చేసినారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ పంచాయతీ సెక్రటరీ నరేందర్ గౌతంపూర్ సెక్రటరీ షర్మిల ధన్బాద్ సెక్రటరీ పెనగడప సెక్రెటరీ హనుమంతు వివిధ పంచాయతీ సెక్రటరీలు ఎన్నికల సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 01:**

రాష్ట్రంలో రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి ఒకటవ విడత, మూడవ విడత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ అంశాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, ఏర్పాట్ల పరిశీలన, బ్యాలెట్ పేపర్ల నిర్వహణ, పోలింగ్ రోజున అవసరమైన ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ, అధికారులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థుల ఎంపిక, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ సమయంలో పాటించవలసిన నియమాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఉంటుందని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ సమయంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు హరి ప్రసాద్, మధు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమద్వ్రతము



అక్షర కలం/భద్రాచలం

శ్రీ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుద్ధ త్రయోదశి దివి మూడు డిసెంబర్ రెండు వేల ఇరవై ఐదు బుధవారము రోజు హనుమద్వ్రతము సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానము నందు ఉదయంబి ఆరు గంలకు అభిషేకం ఉదయంబితొమ్మిది గంటల ముప్పై నిమిషాలకు దేవాలయ మంటపము నందు సామూహిక శ్రీ హనుమద్వ్రతము వైభవ ంగా నిర్వహించబడును. తదుపరి వ్రతము ఆచరించిన భక్తుల కు తదియారా ధన(అన్న ప్రసాద వినియోగం) కలదు. కావున భక్తులు విచ్చేసి వ్రతము ఆచరించి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించగలరని మనవి శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం భద్రాచలం.

# జిపిఎస్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

## ఐ టి డి ఏ, పి ఓ,బి. రాహుల్



అక్షర కలం /భద్రాచలం

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న దుమ్ముగూడెం మండలం, కే. రేగుబల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కే. గంగోలు జిపిఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ సందర్భంగా అక్కడ విద్యా నేర్పిస్తున్న ఎస్ జి టి ఉపాధ్యాయుడు కారం గాంధీ ఉద్దీపకం వర్క్ బుక్ -రెండు లోని అంశాలు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో విద్యాబోధన చేసి విద్యార్థులు ప్రతి అంశంలో చదువు పరంగా నైపుణ్యాలు పెంచడంతో విద్యార్థులు అడిగిన ప్రతి ప్రశ్నకు భయపడకుండా సమాధానం చెప్పడంతో సంబంధిత ఉపాధ్యాయుడుని ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు తన చాంబర్లో ప్రత్యేకంగా ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్న సందర్భంలో లాల్ బహుదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ గ్రీటింగ్ లెటర్ ను ఉపాధ్యాయుడుకు అందించి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన చిన్నారుల విద్యాభ్యాసం పునాది నుండి బలపడడానికి ఉద్దీపకం వర్క్ బుక్-ఒక్కటి,రెండు,లో రూపొందించి జిపిఎస్ పాఠశాలకు పంపడం జరిగిందని, వర్క్ బుక్ లోని పలు అంశాలు ఇంగ్లీషుకు సంబంధించిన పదాలు, నైపుణ్యాలు, అలాగే గణితంలోని చతుర్విధ ప్రక్రియలు, కూడికలు తీసివేతలు ప్రాక్టికల్గా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించడంతో పిల్లలు చాలా చక్కగా అర్థం చేసుకొని అడిగిన ప్రతి పదాన్ని సులువుగా చెప్పడంతో పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్న ఉపాధ్యాయుని సన్మానించడం జరిగిందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయుడుని ప్రశంసిస్తూ చాలా సంతోషకరమైన విషయం, ఒక ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలల్లో పని చేస్తూ అదే ఒక సంవత్సరం క్రితమే బడిలో చేరి చదువుతున్న పదహారుమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి మీరు చేస్తున్న కృషి చాలా అభినందనీయమైనదని, పిల్లలు ఆంగ్లము, గణితము మరియు తెలుగులో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారని, చతుర్విధ ప్రక్రియలను అవలీలగా చేస్తున్నారని, ఉద్దీపకము కార్యక్రమానికి అనుకున్న ఉద్దేశాన్ని చక్కగా ఆచరిస్తూ, అమలులో పెడుతూ, పిల్లల బంగారు భవితకు బాటలు వేస్తున్నందుకు మీకు నా ప్రశంసలు, ఉద్యోగంలో ఉన్నన్ని రోజులు గిరిజన చిన్నారులకు ఇలాగే కృషి చేస్తారని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఈ ఉపాధ్యాయుడుని ఆదర్శంగా తీసుకొని మిగతా జిపిఎస్ పాఠశాలలో పనిచేయుచున్న ఎస్జిటీలు ఉద్దీపకం వర్క్ బుక్ సక్రమంగా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలుపుతూ పిల్లల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచే ఉపాధ్యాయులను లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ గ్రీటింగ్ లెటర్ అందించి ప్రత్యేకంగా సత్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం ఎస్జిటి ఉపాధ్యాయుడు కారం గాంధీ, మాట్లాడుతూ రెండు వేల ఇరవై నాలుగో.వ సంవత్సరం ఆగస్టు మాసంలో ఆ పాఠశాలకి ఉపాధ్యాయుడుగా వెళ్ళానని, నేను వెళ్ళిన సమయంలో విద్యార్థుల యొక్క చదువు పరంగా పరిశీలిస్తే చాలా వెనుకబడి ఉండడంతో ముందుగా పిల్లల యొక్క తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చదువు యొక్క ప్రాముఖ్యతను వారికి తెలియజే శానని, ప్రతి పిల్లవాడికి చదువు పట్ల మక్కువ కలిగేలా అవగాహన కల్పించి ఒక్కొక్కరిని సంబంధించిన పాఠాలు, లెక్కలు చెప్పేవాడినని దాంతో విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఏ సబ్జెక్టు చెప్పిన భయపడకుండా దానికి సంబంధించిన సమాధానాలు చెప్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రాకొండ గ్రామ సర్పంచ్ బరిలో పెద్ద పుల్లన్న,నామినేషన్ దాఖలు:



(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ ,01,)

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలో రాకొండ గ్రామానికి చెందిన పెద్దపుల్లన్న గ్రామ సర్పంచ్ బరిలో నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం మరికల్ మండల పరిధిలోని మాదారం క్లస్టర్ లో గ్రామ సర్పంచ్ కోసం నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ వేసే సమయంలో రాకొండా గ్రామ సర్పంచ్ నామినేషన్ వేసేందుకు బి, ఆర్,ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాదం మల్లేష్, జి. రాజు,బాలరాజు, పవన్, రాము, చెన్నప్ప, జి. రాములు, నీలప్ప, వాకిటి రాజు, ఎస్. అంజి, రాములు, నరహరి, రమేష్, రంజిత్ కుమార్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సదాశివునిపేట బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా దుబ్బాక చందు యశోద - పార్టీలో చేరిన మరో 15 కుటుంబాలు.

అక్షర కలం/ సత్తుపల్లి



సత్తుపల్లి మండలం సదాశివునిపేట గ్రామానికి చెందిన దుబ్బాక చందు,యశోద దంపతులు తో పాటు మరో 15 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య దుబ్బాక చందు యశోద ను సదాశివునిపేట బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా



ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూసంపూడి మహేష్, తుంబూరు దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, షేక్ రఫీ, మల్లూరు అంకంరాజు, అద్దంకి అనిల్, చంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటరామయ్య, పర్స కృష్ణ, సుబ్బారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎర్రబోడు సర్పంచి అభ్యర్థిగా ఈసాల అలివేలు మంగ ..



అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి: కారేపల్లి మండల సొసైటీ మాజీ అధ్యక్షుడు ఈసాల నాగేశ్వరరావు సతీమణి ఈసాల అలివేలు మంగ ను ఎర్రబోడు గ్రామ పంచాయతీ సర్పంచి అభ్యర్థిగా ఎర్రబోడు కాంగ్రెస్ గ్రామ కమిటీ తీర్మానం చేసినట్లు ఈసాల నాగేశ్వరరావు ఓ ప్రకటన లో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు పేద ప్రజలు ఆకర్షితులై ప్రభుత్వం పై పూర్తి సుముఖితులై ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి తో పాటు స్థానిక సంస్థలు అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపద్యంలో సిఐటీయు నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి., అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్.



అక్షర కలం /ఇల్లందు:-

మంగళ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన వస్తున్న క్రమం లో ఇల్లందు పోలీసులు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి సుల్తానా ను సోమవారం) ముందస్తుగ అరెస్టు చేయడాన్ని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ,మండల పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు ఖండించారు. ముఖ్య మంత్రి పర్యటన కొత్తగూడెం లో ఉంటే ఇల్లందు సీఐటీయూ జిల్లా నాయకురాలు ను అరెస్ట్ చేయడం విడ్డురంగా ఉందని వారు అన్నారు.ముఖ్యమంత్రి పర్యటన నేపద్యంలో అరెస్టు చేయడం సరికాదన్నారు.నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలు అపలేరన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావులున్నారు.

## శరవేగంగా కొమ్మేపల్లి జామే మసీదు నిర్మాణ పనులు






అక్షర కలం/ సత్తుపల్లి

సత్తుపల్లి సత్తుపల్లి మండలం కొమ్మేపల్లి కాలనీలో నూతన జామే మసీదు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని కొమ్మేపల్లి జామే మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ షఫీ కొమ్మేపల్లి జామే మసీదు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. మసీదు నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం ముంథా తుఫాను కారణంగా విపరీతమైన వర్షాలు రావడం వల్ల నిర్మాణం పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను తొలగించడానికి కొంత మేర నిర్మాణ పనుల్లో జాప్యం జరిగినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి అడ్డంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి వెంటనే మసీదు నిర్మాణ పనులు ప్రారంభించామని తెలియజేశారు. కొమ్మేపల్లి జామే మసీదు నిర్మాణం కోసం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సింగరేణి సంస్థ అధికారులు మరియు కొమ్మేపల్లి కాలనీ వాసులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని 2026వ సంవత్సరంలో రాబోయే పవిత్ర రంజాన్ పండుగ వరకు మసీదు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ షఫీ కమిటీ సభ్యులు షేక్ సుభాని ,షేక్ బాజీ, పఠాన్ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు...

## పూసల్పహడ్ గ్రామ సర్పంచ్ బరిలో నాగరాజు గౌడ్ ,నామినేషన్ దాఖలు :

(అక్షర కలం,నారాయణపేట, జిల్లా, ప్రతినిధి ,డిసెంబర్ 01,)

నారాయణపేట జిల్లా కేంద్రంలో మరికల్ మండల పరిధిలోని పూసలపాడు గ్రామానికి చెందిన నాగరాజుగౌడ్ అనే వ్యక్తి , మాధవరం క్లస్టర్ కేంద్రంలో సోమవారం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ విషయమై వారు మాట్లాడుతూ తన నామినేషన్ కు తనకు సహకరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, నర్సింలు, బాలకృష్ణారెడ్డి అనంతరెడ్డి నాగరాజు గౌడు,మల్లేష్ గౌడ్, శ్రీనివాసులు, వెంకటయ్య, చంద్రారెడ్డి, పాలె ఆంజనేయులు, బుచ్చన్న, నాగరాజు, బాలగౌడ్, తదితర నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ప్రతిభగల కుంగ్ ఫు విద్యార్థులకు బెల్టులు అందజేత

మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 01 అక్షర కలం ప్రతినిధి:-

మందమర్రి పట్టణం సింగరేణి హై స్కూల్ మైదానంలో ఆదివారం కుంగ్ ఫు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అకాడమీలో మాస్టర్ జెట్టి కృష్ణ ఆధ్వర్యంలో 29 మంది విద్యార్థులకు ఎల్లో బెల్టులు అందజేశారు. అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ, రాజేష్, అనూష, రామ్మోహన్ లు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుంగ్ ఫు శిక్షణ వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పూసల్పాడు గ్రామ సర్పంచ్ బరిలో, కాజాన్ గౌడ్ నామినేషన్:

### - భారీ ఎత్తున తరలివచ్చిన గ్రామ ప్రజలు:

(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి డిసెంబర్01),



మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని పూసల్పాడు గ్రామానికి చెందిన కాజన్ గౌడ్ సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ వేయడం జరిగింది. ఈ విషయమై మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి తరలి వచ్చిన తమ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పూసల్పాడు గ్రామం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరికల్ మండల పరిధిలోని మాధవరం క్లస్టర్ లో సర్పంచ్ కోసం నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్, రాజేందర్ రెడ్డి, మల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, పసిరెడ్డి,వెంకట్రెడ్డి కొండారెడ్డి, కృష్ణారెడ్డి, జనార్దన్ రెడ్డి, సురేందర్, గోవర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, పాపిరెడ్డి, ఆంజనేయులు,రాజు, సాయిలు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరికల్ గ్రామ సర్పంచ్ బరిలో 'సీమ శివకుమార్' నామినేషన్ దాఖలు :

### - భారీ ఎత్తున తరలివచ్చిన, కార్యకర్తలు, ప్రజలు, యువకులు...

(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 01,)

మరికల్: నారాయణపేట జిల్లా కేంద్రంలో మరికల్ మండల పరిధిలో గ్రామ సర్పంచ్ బరిలో బిజెపి పార్టీ తరఫున గ్రామానికి చెందిన (మాజీ ఉపసర్పంచ్) సీమ శివకుమార్ సోమవారం నాడు గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ వేసేందుకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా నామినేషన్ వేసేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సీమ శివకుమార్ మాట్లాడుతూ మరికల్ గ్రామం అభివృద్ధి కై తాను గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేస్తున్నట్లు ఆయన వివరించారు. మరియు యువకుల కు అవకాశం ఇవ్వాలని మీ అమూల్యమైన ఓటును తనకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన మరికల్ ఓటర్ మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు నర్సన్ గౌడ్, బిజెపి పార్టీ మరికల్ మండల అధ్యక్షులు మంగలి వేణుగోపాల్,యువ నాయకులు, గొల్ల రాజేష్, వైడి గుప్తా,కుసురు రవి, పోలెముని రమేష్, కమల్, రమేష్ కుమార్, సత్యనారాయణ స్వామి, తదితర నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి.




**అక్షర కలం/ సత్తుపల్లి**

నూతనంగా ఆరుగురు లబ్దిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశంతో ప్రారంభించారు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. సత్తుపల్లి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులోని ఇందిరమ్మ గృహ లబ్దిదారులు పొదిలి రవి కుమార్, కొవ్వూరి నాగరాజు, షేక్ ఆరీఫ్, పెద్దగౌండ్ల కృష్ణ మోహన్, ఉత్తరవెల్లి చిట్టెమ్మ, జూపూడి సుజా హెలెన్ ల ఇందిరమ్మ గృహ ప్రవేశ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యి లబ్దిదారులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఎఎంసి చెర్మన్ దోమ ఆనంద్ బాబు, హౌసింగ్ ఏఈ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, కమల్ పాషా, మొరిశెట్టి సాంబశివరావు, ఐ శ్రీను, భూషణం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు పద్మ, దూదిపాల రాంబాబు కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మార్చి 2026 నాటికి అభివృద్ధి పనులు పూర్తి ...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి**

**ఖమ్మం నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



మార్చి 2026 నాటికి ఖమ్మం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఖమ్మం నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాది మున్నేరు వరదల వల్ల వేలాది ప్రజలు ఇబ్బంది పడ్డారని, ప్రతి సంవత్సరం వరదల కారణంగా ఖమ్మం నగరంలో 10 డివిజన్ల ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అడ్డంకిగా మారిన భూసేకరణ సమస్య, భూ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ నిర్దిష్ట గడువు మార్చి 2026 లోగా పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. ఎస్టీపి నిర్మాణం, కేబుల్ బ్రిడ్జ్ దగ్గర రోడ్డు వెడల్పు పనులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, 10 రోజులలో భూములు సంబంధిత ఏజెన్సీలకు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, హైదరాబాద్ లోని దుర్గం చెరువు, కరీంనగర్ లోని మానేరు నదిపై కేబుల్ బ్రిడ్జి లను తన హయాం లోనే మంజూరు చేశానని, నేడు ఖమ్మంలో మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని, మిగిలిన రెండు బ్రిడ్జిల కంటే మున్నేరు కేబుల్ బ్రిడ్జి పెద్దదని అన్నారు. కేబుల్ బ్రిడ్జి వద్ద పర్యాటకంగా కూడా అభివృద్ధి జరిగేలా టూరిజం ప్యాకేజీ ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు. ప్రపంచంలోనే బెస్ట్ గా ఉండే విధంగా కేబుల్ బ్రిడ్జి వద్ద లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బాలపేట, బల్లేపల్లి, ఖానాపురం చెరువుల నుంచి వర్షాకాలం వరద నీరు అధికంగా వస్తుందని, దీని నియంత్రణకు 200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టామని అన్నారు. 10 రోజులలో ఎస్టిపి నిర్మాణ పాయింట్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 2026 నాటికి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం మణిహారంగా ఉండేలా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 2న కొత్తగూడెం జిల్లాలో జరుగనున్న సీఎం టూర్ విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఉంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికంగా ఖనిజాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేదని, ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని పంపిన ప్రతిపాదన ఆమోదించిన సీఎం కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయానికి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం జరిగిందని, దీనినీ సీఎం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి(కోడ్) అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.

**సూర్యాపేట అక్షర కలం**

డిసెంబర్ 17 వరకు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలలో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు . గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ ప్రారంభించిన - మాజీ ఎంపీ నామ

**దేశంలో తొలి సారిగా టన్ను చెరుకు సరఫరా చేసిన రైతుకు అరకిలో పంచదార ఉచితం - మాజీ ఎంపీ నామ**

**రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసు - మాజీ ఎంపీ నామ**

**రైతన్నలకు అండగా ఉంటా - మాజీ ఎంపీ నామ**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నేలకొండపల్లి మండలం, రాజేశ్వరపురం గ్రామం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025%-%26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తీసుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నాము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026-27 గానుగ సీజన్లో ఉచితంగా ఇస్తామని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తూన్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు, నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు. రైతు సోదరులందరూ చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు. రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని, రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్, విభాగాధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులుతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలో బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షర కలం**




సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఫేస్- రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రిటర్నింగ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు రిటర్నింగ్ ఆఫీసర్ కు పూర్తి బాధ్యత ఉంటుందని, అభ్యర్థి రోజు వారి ఎన్నికల ఖర్చు వివరాలను తనిఖీ చేయడం, వివరాలు ఇవ్వడంలో విఫలమైతే వారికి నోటీసులు జారీ చేసే అధికారం, మండల కేంద్రం నుండి పోలింగ్ మెటీరియల్ సర్పంచ్, వార్డు పోలింగ్ కేంద్రానికి, పి ఓ కి అందచేయాలని మీకు సంబంధించిన గ్రామపంచాయతీలో పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు మరియు ఇతర పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించాలని, ఓటర్లకు బిఎల్ఓ ద్వారా ఫోటో ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషన్ కు పంపించడం సామాగ్రి సరఫరా, పోలింగ్ సమర్థవంతంగా పర్యవేక్షించడం, పై అధికారులకు నివేదికలు పంపించాలని, పోలింగ్ జరిగేటప్పుడు ఏదైనా అనుకోని సమస్య ఎదురైతే వాటిని పరిష్కరించాలని కౌంటింగ్ ప్రదేశం, పోలీస్ సిబ్బంది, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు, ఫలితాలు ప్రకటించుట, ఉప సర్పంచ్ ఎన్నిక, ధ్రువపత్రాల పంపిణీ, వ్యయాన్ని పర్యవేక్షించటం, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సంబంధిత విధులు రిటర్నింగ్ ఆఫీసర్లు సమర్థవంతంగా నిర్వహించాలని పూర్తిగా చెక్ లిస్ట్ ప్రకారం బాధ్యతలు నిర్వహించాలని, ఎలాంటి పొరపాటు జరిగినచో ఎన్నికలపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కోల్పోవడం జరుగుతుందని, ప్రజాస్వామ్య బద్ధంగా, బాధ్యతయుతముగా ఎన్నికల విధులు నిర్వహించి సూర్యాపేట జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేయడం మీ అందరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, వెంకటేశ్వర్లు,రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను సందర్శించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**అక్షర కలం/ సత్తుపల్లి**




స్థానిక సంస్థలకు డిసెంబర్ నెలలో 17 న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల నామినేషన్లు,ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించడానికి సత్తుపల్లి పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం రోజు మధ్యాహ్నం కల్లూరు రెవిన్యూ డివిజన్ అధికారి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఎంపీడీవో ఆఫీస్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సందర్శించినారు.పోలింగ్ స్టేషన్ వారిగా మెటీరియల్ సెగ్రేషన్ చేస్తున్నామని ఎంపీడీవో తెలియజేశారు,అదే విధంగా కిష్టారం గ్రామ పంచాయతీ క్లస్టర్ ను కూడా విజిట్ చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎంపీడీఓ,సత్తుపల్లి తహసిల్దార్,మాస్టర్ ట్రైనీ మధు,ఎంపీవో,కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ రోహిత్ రాజు

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

పాల్వంచ,నవభారత్ లోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.అదనపు ఎస్పీ-01, డీఎస్పీ-05,సిఐలు-30,ఎస్సైలు-62,ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు -300,హెూమ్గార్డ్స్-160 మరియు 07 స్పెషల్ పార్టీలు,02 ఏఆర్ ప్లాటున్స్ మొత్తం 900 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.సీఎం గారి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును 15 సెక్టార్లుగా విభజించి,ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు.ప్రత్యేక భద్రతా బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఎస్పీ అన్నారు.తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ సూచించారు.



# ముస్లింలు ఐక్యంగా కృషిచెయాలి..కొండా చరణ్

**అక్షర కలం/భద్రాచలం**




చర్ల మండల కేంద్రంలోని సర్వే నంబర్ నూట పదిహేడు లో ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న ముస్లింల అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం మసీదు పేరుపై గతంలో కేటాయించి నిలుపుదల చేసిన భూమిని బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల నాయకత్వం సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొన్నారు డెభై సంవత్సరాల క్రితం నుండి ఈ భూమిని ఈ ప్రాంతంలో వెలకబడినటువంటి ముస్లిం సామాజిక వర్గం యొక్క అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం కేటాయించబడిందని ఈ విషయం చర్ల సమాజానికి మొత్తానికి తెలుసని అన్నారు తాత ముత్తాతలుగా ప్రతి సంవత్సరం ఈ భూమిలో రంజాను బక్రీదు తదితర ముస్లిం ప్రజలు వారికి సంబంధించిన పండగలు నిర్వహించుకుంటున్నారని అన్నారు ఆర్థిక వెసులుబాటు లేక ఈ భూమి చుట్టూ ప్రహరీ నిర్మించలేకపోయారని అన్నారు ఈ భూమిలో మాదర్సా( పిల్లల చదువులకై ) షాది ఖానా(పెళ్లిళ్లకై), ఖభరస్తా(స్మశానవాటికాలకై), మసీదు నిర్మాణానికై ముస్లిం సామాజిక వర్గం భావిస్తుందని అన్నారు తద్వారా ఆర్థికంగా జరిగే నష్టాల నుండి బయటపడే అవకాశం ఉందని అన్నారు అలాంటి పరిస్థితుల్లో ఈ భూమి ఆక్రమణకు గురవడం అనేది బాధాకరమైన విషయం అని వాపోయారు ముస్లిం సమాజం మసీదు నిర్మాణానికై భవిష్యత్తు బిడ్డల అభివృద్ధికై అభ్యున్నతకై కేటాయించబడిన భూమిని కాపాడుకునేందుకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు

# నీలగిరి ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజా పూజ..





నల్లగొండ అక్షర కలం



స్థానిక ఎస్ ఎల్ బీసీ లోని నీలగిరి ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆది వారం 18 మేట్ల పడి పూజ కన్నుల పండుగ జరిగింది. వందలాది మంది స్వాములు పాల్గొని అయ్యప్ప పూజలు నిర్వహించారు అనంతరం స్వాములకు భక్తులకు అన్నప్రసాదం అందించారు. కంజార శీనుభజన బృందం పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీరవెల్లి గోపాల్ రెడ్డి, అర్చకులు పెన్నా సుబ్రహ్మణ్య శాస్త్రి, మాజీ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య, నందికొండ శ్రీనివాస్, ఆమనగంటి బిక్షా రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీహరి, మాలే సతీష్ రెడ్డి,పిల్లిశ్రీను, ఆడెపు సైదా చారి, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల తనిఖీ

### ఎంపీడీవో ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ఎన్నికలు నిర్వహించనున్న మిర్యాలగూడ డివిజన్లోని పలు నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం తనిఖీ చేశారు. దామర చర్ల మండల కేంద్రంలోని దామరచర్ల గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ నామినేషన్ వేసేందుకు చేసిన ఏర్పాట్లను, హెల్ప్ డెస్క్ ను, ఎన్నికల నోటిఫికేషన్ ప్రచురించింది లేనిది పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీల రిజర్వేషన్ వివరాలను ఎంపీడీవో ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆ క్లస్టర్ లో ఇప్పటి వరకు వచ్చిన నామినేషన్ల వివరాలను, నామినేషన్ పత్రాలు, నామినేషన్ వేసేందుకు వచ్చే వారికి హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న సమాచారం, నామినేషన్ వేసేటప్పుడు సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ఇతర అంశాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్, తదితర అంశాలన్నింటినీ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వచ్చిన నామినేషన్లనింటిని ఎప్పటికప్పుడు స్కాన్ చేయడం, రిజిస్టర్లో నమోదు చేయడం, నామినేషన్ వివరాలను సకాలంలో డిపిఓ జర్యాలయనికి పంపించడం, టి పోల్ లో అప్లోడ్ చేయడం లాంటివి జాప్యం లేకుండా చేయాలని ఈ సందర్భంగా ఆమె ఇబ్బందిని ఆదేశించారు. నామినేషన్ స్వీకరించే గదిలో డిజిటల్ క్లాక్, 100 మీటర్ల పరిధిలో బందోబస్తు, ఓటరు జాబితా ప్రచురణ తదితర అంశాలను కూడా ఆమె పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మండలం ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకం.....

మెదక్, డిసెంబర్ 01(అక్షర కలం):-

సోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్టేజ్%-%2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముఖ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో లాజిస్టిక్స్, మాన్‌పవర్ వినియోగం, నామినేషన్ స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే దశ నుండి గెలుపొందిన అభ్యర్థుల జాభితా ప్రకటన వరకు నిర్వర్తించే ప్రతి పని అత్యంత బాధ్యతాయుతమైందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగించేందుకు స్టేజ్%-%2 అధికారులు పర్యవేక్షణ, సమన్వయం, భద్రత, పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రతి పంచాయతీకి



అవసరమైన స్టేజ్%-%2 సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. తదుపరి మాస్టర్ ట్రైనర్ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి స్టేజ్%-%2 అధికారుల విధులు, బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీవోలు, స్టేజ్%-%2 అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గజిటెడ్ డిక్లరేషన్ ఇచ్చినా అంగీకరించాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
### -సమయం దాటితే నామినేషన్ వేసేందుకు అనుమతించవద్దని అదికారులకు సూచన

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



నామినేషన్ పత్రాల సమర్పణ సమయంలో ఎవరైనా అభ్యర్థి నామినేషన్ తో పాటు, కుల ధ్రువీకరణ పత్రం బదులుగా గజిటెడ్ డిక్లరేషన్ సమర్పించినా అంగీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. అలాంటి వారు నామినేషన్ల పరిశీలన సమయం వరకు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించే విధంగా తెలియజేయాలని అన్నారు.రెండవ విడత నామినేషన్ల లో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పెద్దవూర గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. నామినేషన్ కేంద్రంలో సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డిజిటల్ క్లాక్ ను నామినేషన్ వేసే అభ్యర్థులకు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని చెప్పారు. సాయంత్రం 5 గంటలలోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారిని మాత్రమే నామినేషన్ వేసేందుకు అనుమతించాలని,5 తర్వాత వచ్చిన వారిని ఎట్టి పరిస్థితులలో నామినేషన్ వేసేందుకు అనుమతించవద్దని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలతో పాటు, నామినేషన్ పత్రంలో అన్ని ఖాళీలు సంపూర్ణంగా పూరించేలా అవగాహన కల్పించాలని, హేల్ఫ్ డెస్క్ లో ఉన్న వారు, ఆర్వో వీటన్నిటిని తెలియజేసేలా ఉండాలని సూచించారు. నామినేషన్ల వివరాలను జాప్యం లేకుండా పంపించాలని, టీ పోల్ లో అప్లోడ్ చేయడం, జిల్లా కేంద్రానికి పంపించడం లో జాప్యం చేయవద్దు అన్నారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నామినేషన్ సందర్భంగా స్వీకరించే పత్రాల వివరాలు తెలిపే ఫ్లెక్సీ, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎంపిడిఓ ఉమాదేవి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంఈఓ రాము, ఆర్ఐ లు శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎమ్మెల్యే సంకల్పానికి యజమానుల తోడ్పాటు

### -మునుగోడు నియోజకవర్గం లో ఊరి బయటే వైన్ షాపులు
### -ఒంటి గంటకే షాపులు ఓపెన్
### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాటను శిరసా వహించిన యజమానులు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ





మునుగోడు నియోజకవర్గం లో వైన్ షాపుల నిర్వహణ విషయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల ప్రకారమే మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు ఊరి బయటే వైన్ షాపులను ఓపెన్ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే విక్రయాలు మొదలు పెట్టారు. సాయంత్రం 6 గంటలకు పర్మిట్ రూంలోకి అనుమతిస్తున్నారు.మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజమానులకు బెల్ట్ షాపులు నిర్వహించొద్దని సిండికేట్ అవ్వకూడదని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతించొద్దని పలు సూచనలు చేశారు ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి. వీలైతే స్థానికంగా ఉన్న వ్యక్తులే మద్యం టెండర్లు వేసి దక్కించుకునేలా ప్రోత్సహించారు. మద్యం టెండర్ల డ్రాలో కొన్ని మద్యం షాపులు స్థానికులు మరికొన్ని స్థానికేతరులు దక్కించుకున్నారు.

### ప్రత్యేక సమావేశం.....

మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులతో హైదరాబాదులోని తన నివాసంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మద్యం షాపులను మధ్యాహ్నం 1:00 తర్వాత తెరవాలని, 6 గంటల నుండి పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వాలని, బెల్ట్ షాపులకు మద్యం విక్రయించొద్దని సూచించారు. రాజగోపాల్ రెడ్డి సూచించిన అంశాలకు లోబడి మద్యం షాపులు నిర్వహిస్థామని మాట ఇచ్చారు. మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు. సోమవారం నుండి నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త మద్యం షాపులు ఓపెన్ అయ్యాయి. మునుగోడు నియోజకవర్గం లోని మండలాలలో ఊరి బయటే మద్యం దుకాణాలను ప్రారంభించి మధ్యాహ్నం 1:00 గంటల నుండి విక్రయాలు ప్రారంభించారు.

### మద్దతుగా మద్యం షాప్ ల యజమానులు....

ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా దొరికే మద్యం వల్ల ఎంతోమంది యువకులు తాగుడుకు బానిసై తమ జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్న తీరును చూసి, విచ్చలవిడిగా మద్యం సేవించి గ్రామాలలో అకారణంగా ఘర్షణలకు తావిస్తున్న తీరును చూసి, మద్యానికి బానిసై అనారోగ్యాలకు గురై ప్రజలు చనిపోతున్న సంఘటనలు చూసి చలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాపులను నిర్మూలించారు. బెల్ట్ షాపులకు నిర్మూలించిన గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయించారు. దీంతో గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణ ఏర్పడి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా క్రైమ్ రేటు తగ్గింది. కొత్తగా మద్యం టెండర్ల ప్రక్రియ మొదలవగానే టెండర్ల ప్రక్రియలోనే మునుగోడులో మద్యం షాపుల నిర్వహణ, మద్యం నియంత్రణపై సూచనలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. మునుగోడులో మద్యం షాపులు నిర్వహించాలనుకునే వాళ్ళు తాము సూచించిన పద్ధతిలోనే నిర్వహించాలని బహిరంగంగా చెప్పారు. ప్రజలను ఆరోగ్యంగా, ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తున్న మద్యం అధిక తాగుడుకు కళ్లెం వేయడానికి మద్యాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మద్యం షాపుల యజమానులు తోడ్పాటును అందిస్తూ మద్యం షాపులను నిర్వహించడానికి ముందుకొచ్చారు. మద్యం షాపుల నిర్వహణ నియంత్రణ విషయంలో రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి మద్యం షాపుల యజమానులు అందిస్తున్న తోడ్పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శప్రాయంగా మారనున్నది.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

### . ఎయిడ్స్ పై అవగాహన ప్రతి వ్యక్తికి అవసరం
### . ముఖ్య అతిథిగా జిల్లా వైద్య అధికారి డా. తుకారం రాథోడ్

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, దాక్కు సహకారంతో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య అధికారి డా. తుకారం రాథోడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవీ



వంటి హెపటైటిస్-బి, హెపటైటిస్-సి కూడా రక్తం ద్వారా వ్యాపించే వ్యాధులేనని,యువతలో డ్రగ్స్ వాడకం పెరగడం ఆందోళనకారణమని,వివాహానికి ముందు జాతకాలు కాదని, హెచ్ఐవీ స్థితిని తెలుసుకోవడం ఎంతగానో అవసరమనితెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ హెచ్ఐవీ స్థితిని తెలుసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. అడిషనల్ రాజమల్లు, ఎస్ పి ఎల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మాట్లాడుతూ:ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ప్రతి వ్యక్తికి తప్పనిసరి అని, ఎవరి హెల్త్ వారు అన్న భావనతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు.డా. సైదులు మాట్లాడుతూవిద్యార్థుల్లో మొబైల్ ఫోన్ వినియోగం అధికంగా ఉన్న తరుణంలో, హెచ్ఐవీపై సరైన అవగాహన కలిగి చదువులో ఉన్నతస్థాయికి చేరాలని సూచించారు. ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డా. తేజస్విని మాట్లాడుతూ హెచ్ఐవీ సోకి చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సురక్షిత లైంగిక సంబంధాలు, సురక్షిత రక్త మార్పిడి, ఒకరు వాడిన సూదులు/సిరంజీలను మరొకరు వాడకూడదని, టాటూలు వేయించుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. హెచ్ఐవీ అంటుకునే వ్యాధి కాదని, ఇది అంటిం చుకునే వ్యాధి అని అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ 20 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. అదేవిధంగా అవగాహన బృందం తమ ప్రదర్శనతో ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ కార్యకలాపాల్లో సేవలందించిన వారికి మెమెంటోలు ప్రదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం హెచ్ ఓ డా. సైదులు, రెండవ క్లాసు అదనపు మెజిస్ట్రేట్ .రాజమల్లు బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ .లక్కినేని సత్యనారాయణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్, ఆర్ట్ మెడికల్ కాలేజ్ డాక్టర్ .తేజస్విని, టిబి ప్రోగ్రాం ఆఫీసర్ డా. పుల్లారెడ్డి, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.మధువరన్, వైద్య సిబ్బంది, కాలేజీ సిబ్బంది, కళా జాతర బృందం, ఎలక్ట్రానిక్ మెడికల్ ,ఎస్ఎస్ కె ,డీసీఆర్సీ సిబ్బంది, ఎన్జీఓ ఎస్ పాల్గొన్నడం జరిగింది.



## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరిక...





**కొల్చారం, డిసెంబర్ 01(అక్షరకలం):-**

కొల్చారం మండలం రంగంపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తలారి దుర్గేష్, తాజా మాజీ ఎంపీటీసీ గోకని రాజా గౌడ్ ఆధ్వర్యంలో రంగంపేట మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజు తాజా మాజీ ఉపసర్పంచ్ మచ్చ శ్రీనివాస్ 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ సుహాసిరెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రంగంపేట తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొంగుల రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల సీనియర్ నాయకులు దేవ నగర్ శేఖర్ వెంకటేష్ గౌడ్ యాదగిరి రమేష్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో విడత నామినేషన్ ప్రక్రియపై సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన.... - మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు....




**మెదక్, డిసెంబర్ 01(అక్షరం కలం):-**



పంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ దాఖలు ప్రక్రియలో భాగంగా భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయడానికి మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు సోమవారం స్వయంగా పర్యటించి పరిశీలిచారు. ఈ సందర్భంగా మెదక్, శంకరంపేట్%-%ఆర్, రామాయంపేట్ మండలాల్లోని ఎంపీడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ అమలులో ఉన్న భద్రతా చర్యలు, పోలీసులు నిర్వహిస్తున్న బందోబస్తు విధులు, పర్యవేక్షణ వ్యవస్థలను సమగ్రంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద రద్దీ తదితర అంశాలను గమనించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా సాగేందుకు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి అనవసర గుంపులు, గొడవలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఎన్నికల నామినేషన్ నుండి పోలింగ్ వరకు ప్రతి దశలో శాంతి%-% భద్రతల పరిరక్షణ అత్యంత ప్రాధాన్యతగల విషయమని, దీనిలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్బి సీఐ సందీప్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## రెండో విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 1: రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 ప్రక్రియలో భాగంగా సోమవారం నంగూనూరు మండలంలోని పాలమాకుల, బద్దిపడగ క్లస్టర్లలో రెండో విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాలమాకుల క్లస్టర్ లో పాలమాకుల, రాజ్ గోపాల్ పేట, ముంద్రాయి మరియు బద్దిపడగ క్లస్టర్ లో బద్దిపడగ, జెపి తండా, దర్గపల్లి గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల రెండవ దశలో పది మండలాలు అక్బర్ పేట భూంపల్లి, తొగుట, మీరుదొడ్డి, దుబ్బాక, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నంగునూరు, చిన్నకోడూరు,నారాయణరావు పేట్ బెజ్జంకి మండలాల్లో ఈరోజు నుండి మూడు రోజులపాటు నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 వరకు 58 క్లస్టర్ లలో నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం క్లస్టర్ లో నామిని అభ్యర్థులకు సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేజ్ 1, స్టేజ్ 2 ఆర్వోలు నామినీ అభ్యర్థుల అప్లికేషన్లను ఒక క్షుణ్ణంగా పరిశీలించి తర్వాతే స్లిప్ అందజేయాలని, ప్రతి రోజు నామిని పత్రాలను టి పోల్ యాప్ లో అప్లోడ్ చెయ్యాలని క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతించాలని 144 సెక్షన్ అమలుతో గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.



# ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న నాయకుడు కోమటిరెడ్డి

### - బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసింది ఆయనే ఒక్కడే

### అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి

### -ఎల్లమ్మ గూడెం కిడ్నాప్ వ్యవహారం రాజకీయ డ్రామా

### మాజీ ఎమ్మెల్యే కంచర్లకు ఎన్నికల ముందు ఇలాంటివి చేయడం కొత్తేమీ కాదు

### తీన్మార్ మల్లన్న చిల్లర పంచాయతీలో జోక్యం

### ఆయన తీన్మార్ మల్లన్న కాదు మాయదారి మల్లన్న

### మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ బీసీ నేతల హెచ్చరిక

**అక్షరకలం నల్గొండ, ప్రతినిధి**

నల్లగొండ నియోజకవర్గంలో వివిధ పదవులలో బీసీలకు పెద్దపీట వేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిదేనని నలగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురి బీసీ సంఘాల నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఎక్కడ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశారు. గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థిని గ్రామాలలో మీరే అభ్యర్థిని ఎన్నుకొని గెలిపించుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారే తప్ప ఇలాంటి చిల్లర పంచాయతీలో ఎన్నడు ఆయన చేసుకోరని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా నల్గొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి బీసీలకు పెద్దపీట వేస్తున్నాడని అన్నారు. వివిధ ఎన్నికలు, నామినేటెడ్ పోస్టులలో కూడా జనరల్ స్థానాలలో బీసీలకు అవకాశం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ గా గతంలో వెంకట్ నారాయణ గౌడ్ ను 2సార్లు మున్సిపల్ చైర్మన్ చేయడంతో పాటు రాష్ట్ర మున్సిపల్ చాంబర్ అధ్యక్షునిగా నియమించడం జరిగిందని గుర్తు చేశారు. తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెంలో మామిడి యాదగిరి కిడ్నాప్ వ్యవహారం రాజకీయ డ్రామా అని ఎద్దేవ చేశారు. ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి ఇలాంటివి చేయడం కొత్తేని కాదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను గెలిపించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. మంత్రి ఆదేశాల మేరకు తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇక్కడ ప్రతి కార్యకర్త పని చేయడం జరిగిందని తెలిపారు.చిల్లర పంచాయతీలలో తీన్మార్ మల్లన్న జోక్యం చేసుకొని మంత్రిపై ఆరోపణ చేయడం తగదన్నారు. బీసీల పక్షాన తీన్మార్ మల్లన్న పోరాడితే తామంతా తప్పకుండా మద్దతుగా ఉంటామని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మాట్లాడుతూ తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో ఎలాంటి కిడ్నాప్ జరగలేదని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి సుధీర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని అన్నారు. బీసీలను ఆయన ఎన్నడు కించపరిచిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. గ్రామంలో అన్ని వర్గాలను కలుపుకుపోతూ సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని అన్నారు.దీంతో గ్రామస్తులంతా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి ముందుకు రాగా టిఆర్ఎస్ నాయకులు గ్రామంలో బీసీ నాయకుడిని కిడ్నాప్ చేశారని రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. దీనికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా వంత పాడడం సరైన విధానం కాదన్నారు. ఈ విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనవసరంగా ఆరోపణ చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ ఎల్లమ్మ గూడెంలో కిడ్నాప్ వ్యవహారంతో కాంగ్రెస్ పై, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ముందుండి గెలిపించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఆయన తీన్మార్ మల్లన్న కాదని మాయదారి మల్లన్నని అభివర్ణించారు.నిరంతరం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే ఇక సహించేది లేదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ బిసి సంఘాల నేతలు జూలకంటి శ్రీనివాస్, ప్రదీప్ నాయక్, జేరిపోతుల భాస్కర్, వజ్జ రమేష్ యాదవ్, అల్లి సుభాష్ యాదవ్, ఇటికాల శ్రీనివాస్, పిల్లి రమేష్ యాదవ్, గోగుల గణేష్ యాదవ్,గోవర్ధన్ గౌడ్, బొడ్డుపల్లి రాజేష్, బోనగిరి ప్రభాకర్, పాలకూరి శ్రీధర్, బోరిగం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి...

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### అభివృద్ధి పనుల భూ సేకరణ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలి

### మార్చి 2026 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి

### మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం వర్కింగ్ సీజన్ నడుస్తుందని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు మొదటి ప్రాధాన్యతగా, కేబుల్ బ్రిడ్జి నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు రెండవ ప్రాధాన్యతగా పెండింగ్ భూ సేకరణ త్వరగా క్లియర్ చేయాలని మంత్రి తెలిపారు. మున్నేరు నదికి ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం భూముల బదలాయింపు కోసం అడ్వాన్స్ పొజిషన్ వెంటనే అందించాలని సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులను మంత్రి చరవాణిలో ఆదేశించారు. మార్చి 2026 నాటికి మున్నేరు నది రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ప్రతి నెల ఎంత మేరకు పనులు పూర్తవుతాయో నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నూతన టెక్నాలజీతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాలని, హైదరాబాద్ దుర్గం చెరువు, కరీంనగర్ మానేరు నదిపై గతంలో కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, రాష్ట్రంలో 3వ కేబుల్ బ్రిడ్జి ఖమ్మం నగరంలో నిర్మాణం అవుతుందని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అనుగుణంగా అవసరమైన పవర్ లైన్స్, విద్యుత్ స్తంభాల తరలింపు పనులు 15 రోజులలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.త్రాగునీటి పైప్ లైన్, పవర్ లైన్ తరలింపు పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జిపై లైటింగ్ అద్భుతంగా ఉండేలా చూడాలని, రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలలో మన కేబుల్ బ్రిడ్జి ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని, దీనికి సంబంధించి అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్.టి.పి. నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలను ఒప్పించి భూ సేకరణ పూర్తి చేసి సంబంధిత ఏజెన్సీలకు త్వరగా భూమి అప్పగించాలని అన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, విద్యుత్ ఎస్ఇ, తహసీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955